నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శుక్రవారం డిసెంబర్ 08, 2023 www.navatelangana.com

సంక్షేమంలో తెలంగాణ ప్రగతి సాధించాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తొమిదేళ్ల టీఆర్ఎస్‌పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు అవమానాలు భరించి సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీని కల్పించిన తెలంగాణ ప్రజలు నియంతృత్వ పాలనకు స్వస్తి పలికి కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి పూర్తి మెజారిటీ కట్టబెట్టిన తెలంగాణ యావత్ ప్రజానీకానికి, కరీంనగర్ శాసనసభ్యుడు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డికి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అదే తరుణంలో తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి నేతలకు మంత్రి పదవిలభించడం తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరిందన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన ఆరు గ్యారెంటీల పథకాలను అమలు చేసి సంక్షేమ ప్రగతిని సాధించి దేశంలో తెలంగాణ ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్షించారు.

కాజీపేటలో మహా అన్నదానం



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట రైల్వేస్టేషన్ సమీపంలోనీ హరిహర పుత్ర శ్రీ ధర్మ శాస్త్ర దేవాలయంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఆరూరు సాంబయ్య ఆధ్వర్యంలో గురువారం అయ్యప్ప స్వాములకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎంఎల్ఎ గా నాయిని రాజేందర్ రెడ్డి ఎన్నికైన సందర్భంగా అయ్యప్ప స్వామి గుడిలో 600 అయ్యప్ప సములకు అన్నదానం చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనుముల రేవంత్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలపడం జరుగుతుందని, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కేబినెట్లో మంత్రి పదవి ఇవ్వాలని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు బుర్ర జనార్ధన్ గౌడ్, ఆవాల పురుషోత్తం రెడ్డి, పిల్లల కుమారస్వామి, కోటగిరి సంపత్, బొమ్మర విజయ్ కుమార్, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇద్దరు మంత్రులు

- కొండా సురేఖకు స్త్రీ శిశు సంక్షేమం, సీతక్కకు గిరిజన సంక్షేమం





నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇద్దరు మహిళా ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు దక్కాయి. గురువారం మధ్యాహ్నం హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కిన వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే కొండా సురేఖకు స్త్రీ, శిశుసంక్షేమ శాఖను కేటాయించారు. ములుగు ఎమ్మెల్యే ధనసరి అనసూయ ఎలియాస్ సీతక్కకు గిరిజన సంక్షేమ శాఖను కేటాయించారు. ఎల్బీ స్టేడియంలో భారీగా విచ్చేసిన ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తల సమక్షంలో ఘనంగా పదవీప్రమాణ స్వీకారోత్సం జరిగింది. మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో కొండా సురేఖ, ధనసరి అనసూయ ఎలియాస్ సీతక్కలను ఎఐసిసి నేత సోనియాగాంధీ ఆత్మీయంగా ఆలింగనం చేసుకొని అభినందించారు. ఉమ్మడి జిల్లా నుండి ఇద్దరు మహిళలకే మంత్రి పదవులు దక్కడం గమనార్హం. కొండా సురేఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తమ్ముడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు (బిజెపి)పై 15 వేల మెజార్టీతో విజయం సాధించారు. సీతక్క బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిపై 33 వేల 700 మెజార్టీతో ఘనవిజయం సాధించారు. కొండా సురేఖ తాజాగెలుపుతో 5వ సారి ఎమ్మెల్యే అయ్యారు. సీతక్క మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. వీరిద్దరికి సీఎం రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితులు కావడం గమనార్హం. ఎన్నికల ఫలితాలు వచ్చాక వీరిద్దరికి మంత్రి పదవులు దక్కుతాయని అందరూభావించారు. అనుకున్నట్లు వీరిద్దరూ మంత్రులయ్యారు.

సురేఖ, సీతక్కలకు సోనియా ఆత్మీయ ఆలింగనం

మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన కొండా సురేఖ, సీతక్కలను సోనియాగాంధీ ఆత్మీయంగా ఆలింగనం చేసుకొని అభినందించడం అందరినీ ఆకర్షించింది. కొండా సురేఖ 1999 నుండి సోనియాగాంధీకి పరిచయమున్నారు. వరంగల్ జిల్లాలో రైతుల ఆత్మహత్యల నేపథ్యంలో ఇక్కడికి వచ్చిన సోనియాగాంధీకి నాడు కొండాసురేఖ రైతుల గోడును హిందీలో అనువాదం చేసి వినిపించారు. ఇదిలావుంటే సీతక్క రాహుల్‌గాంధీ భారత్ జోడో పాదయాత్రలో కీలకపాత్ర పోషించారు. ఇతర రాష్ట్రాల్లోనూ సీతక్క,రాహుల్‌కు తోడుగా పాదయాత్రలో చురుకుగా పాల్గొన్నారు. ఆలిండియా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, ఛత్తీస్‌గఢ్ మహిళా కాంగ్రెస్ ఇన్‌ఛార్జిగా సీతక్క వ్యవహరించడం గమనార్హం.

సీతక్క పేరు చెప్పగానే దద్దరిల్లిన స్టేడియం

మంత్రిగా ప్రమాణస్వీకారం చేయడానికి సీతక్క పేరు చెప్పగానే ఎల్‌బీ స్టేడియం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చప్పట్లు, కేకలతో దద్దరిల్లింది. కొన్ని క్షణాలపాటు పార్టీ శ్రేణులకు సీతక్క చిరునవ్వు చిందిస్తూ అభివాదం చేశారు. ఈ క్రమంలో గవర్నర్ ప్రమాణం చేయాల్సిందిగా సూచించడంతో మంత్రిగా 'పవిత్ర హృదయం' సాక్షిగా ప్రమాణం చేశారు. ప్రమాణ స్వీకారం చేయగానే సీతక్క సీఎం రేవంత్‌రెడ్డి కలిసి అభినందనలు అందుకున్నారు. అనంతరం సోనియాగాంధీకి పాదాభివందనం చేశారు.

కొండా సురేఖకు స్త్రీ, శిశు సంక్షేమం

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖకు స్త్రీ, శిశు సంక్షేమ శాఖను కేటాయించారు. సురేఖ శాయంపేట, పరకాల, వరంగల్ తూర్పు నియోజకవర్గాల్లో అటు టిఆర్ఎస్, కాంగ్రెస్ నుండి పలుమార్లు పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. తాజా గెలుపుతో 5వ సారి సురేఖ ఎమ్మెల్యే అయ్యారు. గీసుగొండ మండలం ఊకల్‌లో 1964 ఆగస్టు 19వ తేదీన తుమ్మ చంద్రమౌళి, రాధలకు జన్మించిన కొండా సురేఖ 1995లో గీసుగొండ ఎంపిపిగా ఎన్నికయ్యారు. 1996లో ఎపి పిసిసి సభ్యురాలయ్యారు. 1999లో శాయంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 1999లో సిఎల్పీ కోశాధికారిగా వ్యవహరించారు. 2000లో ఎఐసిసి సభ్యురాలయ్యారు. 2004లో శాయంపేట నియోజకవర్గం నుండి మరోమారు ఎమ్మెల్యేగా గెలిచారు. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా వ్యవహరించారు. 2009లో పరకాల నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. వైఎస్ మంత్రివర్గంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేశారు. 2011లో జూలై4న ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. 2012లో పరకాలకు జరిగిన ఉప ఎన్నికలో సురేఖ ఓడిపోయారు.

అనంతరం కాంగ్రెస్ నుండి టిఆర్ఎస్‌లో చేరి, 2014 లో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి భారీ మెజార్టీతో నాటి మంత్రి బస్వరాజ్ సారయ్యపై గెలిచారు. టిఆర్ఎస్ నాయకత్వంతో వచ్చిన విభేధాల నేపథ్యంలో టిఆర్ఎస్‌ను వీడి 2018లో కాంగ్రెస్‌లో చేరారు. 2023లో జరిగిన ఎన్నికల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప బిజెపి అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్‌కుమార్‌రావుపై 15 వేల 652 మెజార్టీతో విజయం సాధించారు.

సీతక్కకు గిరిజన సంక్షేమం

ములుగు ఎమ్మెల్యే ధనసరి అనసూయ ఎలియాస్ సీతక్క (52)కు గిరిజన సంక్షేమ శాఖను కేటాయించారు. ములుగు (ఎస్టీ) నియోజకవర్గం నుండి సీతక్క తాజా గెలుపుతో మూడోసారి ఎమ్మెల్యే అయ్యారు. ములుగు మండలం జగ్గన్నగూడెంలో జూలై 9, 1971లో జన్మించిన సీతక్క 14 ఏళ్ల వయస్సులోనే జనశక్తి పార్టీలో చేరి అజ్ఞాత నక్సల్‌గా పని చేసింది. 11 ఏండ్ల అజ్ఞాతవాసాన్ని వీడి 1997లో జనజీవన స్రవంతిలో కలిసింది. అనంతరం విద్యాభ్యాసం చేసి న్యాయశాస్త్రంలో పట్టాపుచ్చుకుంది. ఇటీవల ఉస్మానియ విశ్వవిద్యాలయం నుండి రాజనీతిశాస్త్రంలో పిహెచ్‌డి పట్టా అందుకున్నారు. 2004లో టిడిపిలో చేరిన సీతక్క తొలుత ములుగు నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2009 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి మొదటి సారి విజయం సాధించారు. 2017లో టిడిపి నుండి సీతక్క కాంగ్రెస్ పార్టీలో రేవంత్‌రెడ్డి వెంట చేరారు. 2018 ఎన్నికల్లో ములుగు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. 2023 ఎన్నికల్లో ములుగు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన సీతక్క, తన సమీప బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిపై 33 వేల 700 భారీ మెజార్టీతో విజయం సాధించారు.

అక్కంపేటను రెవెన్యూ గ్రామం చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు

- హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూర్ మండలం లోని అక్కంపేట గ్రామాన్ని రెవెన్యూ విలేజ్ గా చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపవుతున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. అక్కంపేటను రెవెన్యూ విలేజ్ గ్రామంగా ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రత్యేకంగా గ్రామ సభ నిర్వహించగా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామస్తుల కోరిక మేరకు ఈరోజే దీనికి సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపుతామన్నారు. అక్కంపేట గ్రామస్తులు చాలాకాలంగా తమ గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా చేయాలని డిమాండ్ చేస్తున్నారని జిల్లా అదనపు కలెక్టర్ సీహెచ్.మహేందర్ జీ అన్నారు. రెవెన్యూ విలేజ్ ఏర్పాటు చేయాలని ప్రవేశ పెట్టిన తీర్మానానికి గ్రామస్తులు చేతులెత్తి ఆమోదం తెలిపారు. ఈ గ్రామసభ లో సర్పంచ్ ఎంకతాళ్ల విజయ, ఎంపీటీసీ పోగుల ఇందిర, పరకాల ఆర్డీఓ శ్రీనివాస్, తహశీల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీఓ చేతన్‌రెడ్డి, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతుబంధు సమితి కో-ఆర్డినేటర్ రాజీనామా



నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రానికి చెందిన కుంచారపు వెంకటరెడ్డి మండల రైతు బంధు సమితి కో-ఆర్డినేటర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గురువారం రైతుబంధు మండల కోఆర్డినేటర్ పదవికి రాజీనామ చేస్తూ రాజీనామ పత్రాన్ని వ్యవసాయశాఖ అధికారికి అందించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మండల రైతుబంధు సమితి కో-ఆర్డినేటర్ గా బాధ్యతలు అప్పగించారని అన్నారు. రైతులకు అందుబాటులో ఉంటూ రైతులకు అనేక సేవలు అందించినట్లు తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో మండల కో-ఆర్డినేటర్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు.

గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళతాం



నవతెలంగాణ-పర్వతగిరి

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని, పథకాల అమలులో ఎలాంటి మార్పు ఉండదని, తప్పనిసరి మాట ప్రకారం సంక్షేమ పథకాల అమలు జరుగుతుందని కాంగ్రెస్‌పార్టీ మండలఅధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు అనిల్‌రావులు అన్నారు. హైదరాబాద్ లోని ఎల్‌బీ స్టేడియంలో గురువారం ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మండల కేంద్రం లో పార్టీ శ్రేణులు భారీ ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచుకొని బాణసంచా పేల్చారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలు లబ్ధిదారులకు అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు బొట్ల మహేంద్ర, సరోజన, సొసైటీ డైరెక్టర్‌లు గంగాధర్‌రావు, చీదురు కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

కరచి హెనా పేస్ట్ మెహిందీ కోన్‌పై నిషేదం

- హనుమకొండ డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కరచిమెహిందీ కోన్ మైదాకు చేతులు వేసుకునే హెన్నా పేస్ట్ మైదాకులో ప్రికామిక్ ఆమ్లం నిషేధించబడింది. హనుమకొండ నయీమ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హనుమకొండ డ్రగ్ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ 2023 మే 5న వచ్చిన ఓ ఫిర్యాదుకు సంబంధించి తనిఖీలు నిర్వహించగా అందులో భాగంగా కరచి మోహిందీ కోన్ అని అనుమాంచి శాంపుల్ తీసి వాటిని డ్రగ్ కంట్రోల్ ల్యాబ్ హైదరాబాద్‌కి పంపగా అందులో అతిప్రమాదకరమైన రసాయనాలు ఉన్నట్టుగా రిపోర్టు వచ్చింది. ఇట్టి నిషేధిత రసాయనాలు కలిగిన కరాచి మోహందీ కోన్‌వాడకం వల్ల భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు సంభవిస్తాయని డ్రగ్స్ ఇన్స్పెక్టర్ తెలిపారు. ఇట్టి కరాచీ మోహందీ కోన్ తయారు కంపెనిపై డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ యాక్ట్ 1940 రూల్స్ ప్రకారం కేసు నమోదు చేశారని ఈ కరాచీ కోన్ ప్రజలు వాడకూడదని అలాగే తమ బంధువులకు మిత్రులకు తెలియజేయవలసిందిగా హనుమకొండ డ్రగ్స్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ తెలియజేశారు.

కనుల పండుగగా శివలింగ ప్రతిష్ఠాపన మహోత్సవం

నవతెలంగాణ-దామెర

మండలం వెంకటాపురం గ్రామంలో శ్రీ శివ పంచాయతన దేవాలయంలో ఈనెల 4 నుండి శివలింగ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలు సంప్రదాయ పద్ధతిలో వేద పండితుల మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు కార్యక్రమాలతో కన్నుల పండుగగా కొనసాగుతున్నాయి. గత నాలుగు రోజులుగా గ్రామస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో హోమం, ప్రత్యేక పూజా ది కార్యక్రమాలలో అధిక సంఖ్యలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. గురువారం వల్లి దేవసేన సమేత' సుబ్రహ్మణ్య స్వామి' సంతాన నాగేంద్ర స్వామి' నందీశ్వరుడు 'నవగ్రహాలు' ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాలు భక్తుల నడుమ అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామస్తులతో పాటు వివిధ గ్రామాల నుండి వేలాదిగా భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకుని ఆశీర్వచనాలు పొందారు. శ్రీ శివ పంచాయత్న దేవాలయ కమిటీ చైర్మన్ పున్నం సంపత్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పున్నం రజిత సంపత్ గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కాంగ్రెస్ నాయకుల సంబరాలు









నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో కాంగ్రెస్ నాయకులు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఎస్సై దేవేందర్, తహశీల్దార్ సుభాషిని, ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి తోపాటు ఉద్యోగస్తులకు, ప్రజలకు స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చింతల రవిపాల్, దుబాసి కృష్ణమూర్తి, గాజె చిరంజీవి, వడ్డేపల్లి శ్రీనివాస్, మారపల్లి రాజు, కట్టయ్య, మామిడి సుదర్శన్, ప్రపంచ రెడ్డి, రఫీ, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి స్వీట్లు పంపిణీ చేసిన సర్పంచ్

సంగెం : తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా గురువారం చింతలపల్లి గ్రామంలో సర్పంచ్ ఇండ్ల రవికుమార్ ఇంటింటికి తిరుగుతూ స్వీట్లు పంపిణీ చేశారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో రేవూరి ప్రకాశ్ రెడ్డి కి గ్రామం నుండి 250 ఓట్ల మెజారిటీ ఇచ్చి గెలుపుకు సహకరించిన ఓటర్లకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బండి రాధిక, పార్టీ అధ్యక్షుడు ఇండ్ల శ్రీనివాస్, నాయకులు దుడ్డె వెంకటేశ్వర్లు, కుండారపు శ్రీను, గుర్రం రవీందర్, రబ్బానీ, బండి యుగేందర్, కుక్కల రవి, సాయి, నవీన్, అభిలాష్, బండి విక్రమ్, ప్రవీణ్, నితిన్, బానోత్ రవి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

దౌలత్‌నగర్‌లో కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు

పర్వతగిరి : మండలంలోని దౌలత్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తుల వెంకన్న బిసిసెల్ మండల అధ్యక్షులు బందెల వెంకన్న ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణచంచా,టపాసులు కాల్చారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దీక్ష మాల దారులు, నాయకులు దొనికెన రమేష్, చీమల సురేందర్, యువ నాయకులు వద్ది రాజు, కత్తుల రాంబాబు, మురహరి నాగరాజు, మరియు వర్ధన్నపేట నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తుల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.అలాగే మండలం లోని చింత నెక్కొండ లో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాస్,సీనియర్ నాయకులు చలపతి రావు ఆధ్వర్యం లో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.

గురుకులాల పటిష్టతకు పాటుపడాలి



నవతెలంగాణ-వేలేరు

రాష్ట్రంలోని వివిధ గురుకు ల పాఠశాలలు, కళాశాలల పటి ష్టతకు కొత్త ప్రభుత్వం పాటుప డాలని తెలంగాణ గురుకుల ప్రి న్సిపాల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు అజయ్ కుమా ర్ డిమాండ్ చేశారు. హన్మకొం డ టీజీపీఏ కార్యాలయంలో గురువారం జిల్లా సర్వసభ్య సమావేశం జరిగిం ది. ఈ కార్యక్రమానికి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రౌతు అజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పాలన పగ్గాలు చేపట్టిన కొత్త ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వం ప్రకటించి పెండింగులో ఉన్న మెస్ చార్జీలను వెంటనే అమలుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. అన్ని గురుకులాలకు కలిపి కామన్ డైరెక్టరేట్ ఏర్పాటు చేసి గురుకుల విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో టీజీపీఏ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి. బిక్షపతి, కార్యదర్శి గంద్ర శ్రీకాంత్, విమెన్ సెక్ర తాళ్ల నీలిమాదేవి, ఉపాధ్యక్షులు ముత్తిరెడ్డి నీరజ, కార్యవర్గ సభ్యులు రాజు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సెల్‌ఫోన్‌ల అప్పగింత



నవతెలంగాణ-శాయంపేట

మండల పరిధిలోని గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు వివిధ ప్రాంతాలలో మొబైల్ ఫోన్స్ పోగొట్టుకొని పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా, ఐటీ కోర్ సహాయంతో ట్రేస్ చేసి పట్టుకొని ముగ్గురికి మొబైల్ ఫోన్స్ అప్పగించినట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం... మండలంలోని శాయంపేట గ్రామానికి చెందిన అక్కినపల్లి అరుణ్ కుమార్, తహరాపూర్ కు చెందిన కొమ్ముల సమ్మయ్య, పోచారంకు చెందిన కొలెపాక రాకేష్ లు వివిధ ప్రాంతాలలో తమ మొబైల్ ఫోన్స్ ను పోగొట్టుకున్నారు. దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఈ కాప్స్ రైటర్ కె. రతీష్ సీఈఐఆర్ అప్లికేషన్ గురించి బాధితులకు వివరించగా, ఆ యాప్ లో మొబైల్ వివరాలు అప్లై చేయడంతో ఐటీ కోర్ సహాయంతో మొబైల్ ఫోన్లను ట్రేస్ చేసి పట్టుకొని ముగ్గురు బాధితులకు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో మొబైల్ ఫోన్లు ఎస్సై దేవేందర్ అప్పగించారు. ఈ సందర్భంగా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితులు తమ ఫోన్లు అప్పగించినందుకు పోలీసులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు.

మిత్రునికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవడమే నిజమైన స్నేహమని ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన పరికరాల వాసు మిత్రులు రుజువు పరిచారు. ఇటీవల పరికరాల వాసు మాతృమూర్తి సౌందర్య గుండెపోటుతో మరణించింది. ఈ సమాచారం అందిన పరికరాల వాసు బాల్య మిత్రులు స్పందించి వాసు కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలని దక్పథం తో నాగపూర్ మహేష్ గౌడ్, భయ్యా శ్రీధర్ ,రేవూరు సుధాకర్ రెడ్డి, మునుకుంట్ల సతీష్, రాసమల్ల పరమేశ్వర్, మూల ప్రవీణ్, బట్టు రవీందర్, గట్టు వేణు, కొత్తగట్టు అశోక్, దూడెం మల్లేష్, బూర సంతోష్, ఆరెల్లి మోహన్ రాజు మొదలగు మిత్రులు ఆర్థిక సహాయాన్ని మిత్రునికి కుటుంబానికి అందజేశారు.

మరొకసారి కొండా సురేఖకు దక్కిన మంత్రి పదవి

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి శాసనసభ ఎన్నికల్లో కొండా సురేఖ 15 వేల 43 ఓట్లతో విజయం సాధించి గురువారం ఎల్బీ స్టేడియంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యేగా రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 1999, 2004లో రెండుసార్లు శాయంపేట శాసన సభ్యురాలిగా ఎన్నికైనారు.అసెంబ్లీకి మూడో దఫా 2009 లో పరకాల శాసనసభ నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. ఆమె వైయస్ రాజశేఖర్ రెడ్డి మంత్రి వర్గంలో మహిళా అభివద్ధి శిశు సంక్షే మ బదిరుల సంక్షేమ మంత్రిగా పనిచేశారు. రాజశే ఖర్‌రెడ్డి మరణం తర్వాత ఆయన కుమారుడి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ముఖ్యమంత్రి పదవి కాంగ్రెస్ అధిష్టానం ఇవ్వనందున రాజీనామా చేశారు. 2012 జూన్ 12న సవరణ జరిగిన ఉపఎన్నికలలో పరకాల నియోజకవర్గం ఎన్నికల్లో పరకాల అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన ఓడిపోయారు. 2013లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీ నామా చేసి బీఆర్ఎస్ లో చేరారు. 2014 ఎన్ని కల్లో శాసనసభ నియోజకవర్గం నుండి శాసన సభ్యురాలుగా ఎన్నికయ్యారు.

2018లో మళ్లీ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. మండల పరిషత్ అధ్యక్షు రాలిగా రాజకీయ ప్రస్థానం మొదలైన కొండా సురే ఖకు మంత్రిగా పనిచేసిన అనుభవం ఉంది. 1995లో గీసుకొండ మండల పరిషత్ కు ఎన్నికైన ఆమె 1996లో ఆమె ఆంధ్రప్రదేశ్ పీసీసీ సభ్యు రాలుగా పనిచేశారు. కాంగ్రెస్ శ్రేణులు మిఠాయిలు పంచుతూ ఆనందం వ్యక్తం చేశారు.

బాల కార్మికులతో పనులు చేయిస్తే నేరం



నవతెలంగాణ-శాయంపేట

వ్యవసాయ పనులు 14 ఏళ్లలోపు పిల్లలతో చేయిస్తే నేరమని, పిల్లలను చదువుకోవడానికి బడిలోకే పంపాలని భారత సుస్థిర పత్తి యజమాన్య పథకం, బీసిఐ ప్రాజెక్టు సమన్వయకర్త తరాల తిరుపతి అన్నారు. మండలంలోని నేరేడుపల్లె గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం బాల కార్మికుల నిర్మూలన చట్టాలపై డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ ఆర్థిక సహాయంతో ప్రజ్వల ఎఫ్‌పీసిఎల్‌బిసి ప్రాజెక్టు ద్వారా బాల కార్మిక వ్యవస్థ, పురుగు మందుల అవగాహనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ బాల కార్మిక నిరోధక చట్టం ప్రకారం ఐ ఎల్ వో 138 ప్రకారం 14 ఏళ్లలోపు పిల్లలతో పనులు చేయించవద్దని సూచించారు. బడి ఈడు పిల్లలు చదువుకోవాలని, విద్యతో పాటు ఆటలు ఆడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎ. సుచరిత, ఉపాధ్యాయులు, బీసిఐ ఫీల్డ్ ఫెసిలిటర్ షేక్ గౌస్, పోతు సునీల్, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన సీఎం రేవంత్ రెడ్డికి ట్రెంగ శుభాకాంక్షలు



నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఎనుముల రేవంత్ రెడ్డికి తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ (ట్రెంగ్) శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ సందర్భంగా కొత్త ప్రభుత్వం ఏర్పాటు కాబోతుండడం హర్షణీయమని (ట్రెంగ) వ్యవస్థాపక అధ్యక్షులు కొండమల్ల రవి కార్యదర్శి నాలిక ఆనంద్ కుమార్ మార్త కృష్ణస్వామి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు భూక్యా నర్సింహ కార్యదర్శి పోట్ల పెల్లి రవీందర్ రావు అజ్మీరా చిమాన్ నాయక్, జనగామ గౌరవ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రావు, జిల్లా అధ్యక్షులు దండు ఉపేందర్ కార్యదర్శి మట్టపెల్లి వెంకటేశ్వర్లు యాదయ్య, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కోంకుల స్వామీ, కార్యదర్శి పూర్ణ చందర్, సహ వ్యవస్థాపక అధ్యక్షులు, అన్ని జిల్లాల సభ్యులు అన్నారు. నూతన ప్రభుత్వం ఉద్యోగుల హక్కుల రక్షణకు, ప్రజల సంక్షేమానికి పాటు పడుతుందని వారు ఆకాక్షించారు. ప్రభుత్వం రెవెన్యూశాఖను పటిష్టపరిచి, గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించాలన్నారు.

ఉమ్మడి వరంగల్‌లో మహిళల జైత్రయాత్ర

- కుట్రలను జయించి మంత్రులైన వీరనారులు సురేఖ, సీతక్క

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రులు కొండా సురేఖ, ధనసరి అనసూయ ఎలియాస్ సీతక్కలు కుట్రలను ఛేధించి మరీ విజయం సాధించి మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. తాజా ఎన్నికల్లో వీరిద్దరిని ఓడించడానికి అధికార బిఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం తీవ్రంగా ప్రయత్నించి భంగపడింది. వరంగల్ తూర్పులో కాంగ్రెస్ అభ్యర్థి కొండా సురేఖను ఓడించడానికి బిఆర్ఎస్, బిజెపికి సహకరించడం గమనార్హం. ములుగులో కాంగ్రెస్ అభ్యర్థి సీతక్కను ఓడించడానికి మంత్రి కేటీఆర్ సన్నిహితుడు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో మకాం వేసి భారీగా డబ్బు వెచ్చించారు. అయినా ఫలితం దక్కలేదు. రాష్ట్రంలో తాజా ఎన్నికల్లో ఏ నియోజకవర్గంలో ముగ్గురు మహి ళా నేతలు ఎమ్మెల్యేలైన దాఖలాలు లేవు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్‌కు చెందిన కొండా సురేఖ (వరంగల్ తూర్పు), సీతక్క (ములుగు), మామిడాల యశస్వినీరెడ్డి (పాలకుర్తి) ఎమ్మెల్యేలయ్యారు. ఇందులో ఇద్దరూ మంత్రులు కావడం విశేషం. కుట్రలను చిత్తు చేసి ఎమ్మెల్యేలుగా విజయం సాధించిన వీరిద్దరూ తమ జైత్రయాత్రను కొనసాగి స్తున్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో నూతన మంత్రివర్గంలో ఇద్దరు మహిళా నేతలు మంత్రులు కావడం విశేషం. వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి విజయం సాధించిన కొండా సురేఖ సీనియర్ నాయకురాలు. 1994 నుండి కాంగ్రెస్ పార్టీ రాజకీయాల్లో వున్నారు. తొలుత గీసుగొండ ఎంపిపిగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి ఎమ్మెల్యే అయి, నియోజకవర్గాలు, పార్టీలు మార్చినా ఎమ్మెల్యేగా గెలుస్తూ వచ్చారు. శాయంపేట, పరకాల నియోజకవర్గాల్లో సురేఖ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యే అయ్యారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఒకమారు టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యే కాగా, తాజా ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యే అయ్యారు. తాజా గెలుపుతో కొండా సురేఖ ఎమ్మెల్యేగా 5వ సారి తన విజయపరంపరను కొనసాగించారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, బిజెపి అంతర్గతంగా కలిసే వున్నాయని కాంగ్రెస్ పార్టీ చేసిన ప్రచారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో రుజువైంది. ఇక్కడ కాంగ్రెస్‌ను ఓడించడానికి బిఆర్ఎస్ అభ్యర్థి నరేందర్, ఆయన అనుచరులు బిజెపికి ఓటు వేయాలని ప్రచారం చేయడం గమనార్హం. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి సీతక్క అత్యంత సన్నిహితురాలని, ఆమెను ఓడించడానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం, కేటీఆర్‌కు అత్యంత సన్నిహితుడు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిని రంగంలోకి దింపి భారీగా డబ్బులు పంచినా ఫలితం రాలేదు.

బిజెపికి బిఆర్ఎస్ మద్దతు

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి కొండా సురేఖను ఓడించడానికి పోలింగ్‌కు ముందు రోజే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం ఆదేశానుసారం బిఆర్ఎస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, ఆయన అనుచరులు బిజెపికి ఓటు వేయాల్సిందిగా సంకేతాలివ్వడం గమనార్హం. రాష్ట్ర పార్టీ ఆదేశానుసారమే ఈరకమైన నిర్ణయంతో క్షేత్రస్థాయిలో బలంగా ప్రచారం జరిగింది. ఇందుకు కారణం లేకపోలేదు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు సొంత తమ్ముడైన ఎర్రబెల్లి ప్రదీప్‌కుమార్ రావు బిజెపి అభ్యర్థిగా పోటీ చేశారు. ప్రదీప్‌ను గెలిపించడానికి దయాకర్‌రావు రాష్ట్ర నాయకత్వంతో మాట్లాడి ఎట్లాగు బిఆర్ఎస్ ఓడిపోయే పరిస్థితి వున్నందునా, 'కొండా' దంపతులు గెలిస్తే ఇబ్బందులు తప్పవని భావించి ఈరకమైన నిర్ణయం తీసుకొని తన తమ్ముడిని గెలిపించుకోవడానికి తీవ్రంగా ప్రయత్నించినట్లు బిఆర్ఎస్ పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. పోలింగ్ రోజు సైతం 'నన్నపనేని' ఇదే ప్రచారం చేసినట్లు సమాచారం. ఈ క్రమంలోనే పార్టీ ఇచ్చిన ఫండ్‌ను సైతం ఖర్చు చేయకుండా అభ్యర్థి తన వద్దే వుంచుకున్నాడని పార్టీ శ్రేణులు భావిస్తున్నారు. బిజెపికి మద్దతు ప్రకటించినా ఓటర్లు కాంగ్రెస్ అభ్యర్థిని కొండా సురేఖనే గెలిపించడం గమనార్హం.

బిఆర్ఎస్ కోటరీ ప్రయత్నించినా..

ములుగు (ఎస్టీ) నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి ధనసరి అనసూయ ఎలియాస్ సీతక్కను ఓడించడానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు అత్యంత సన్నిహితుడు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిని ఇన్‌ఛార్జిగా రంగంలోకి దింపారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి సీతక్క అత్యంత సన్నిహితురాలు కావడంతో ఆమెను ఓడించడానికి పెద్ద ఎత్తున ములుగు నియోజకవర్గంలో నిధులను వినియోగించారు. రెండు మండలాలకు ఒక ఇన్‌ఛార్జి చొప్పున ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున డబ్బులను పంపిణీ చేశారు.

మంగపేట, కొత్తగూడ, గంగారం మండలాల్లో సీతక్కకు వ్యతిరేకంగా దుష్ప్రచారం జరిగింది. మావోయిస్టులు బిఆర్ఎస్ అభ్యర్థికి మద్దతు ప్రకటించారని సైతం బిఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేశారు. ఈ క్రమంలో మావోయిస్టు పార్టీ సైతం ఎన్నికల్లో మేం ఎవరికీ మద్దతు ఇవ్వడం లేదని ప్రకటించడంతో బిఆర్ఎస్ వ్యూహం బెడిసికొట్టింది. సీతక్కను ఓడించడానికి ఎంత దుష్ప్రచారం చేసినా, భారీగా డబ్బులు ఖర్చు చేసినా ఫలితం దక్కలేదు.

ఉద్యోగుల సహకారంతో ఎన్నికలు విజయవంతం

- వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

జిల్లాలోని ఉద్యోగుల సహకారంతోనే ఎలాంటి ఆటంకాలు లేకుండా సార్వత్రిక ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. సార్వత్రిక శాసన సభ ఎన్నికలను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించినందుకుగాను వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ నాయకులు కలెక్టర్ ప్రావీణ్యను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎన్నికలకు సహకరించిన జిల్లా అధికారులకు ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలియజేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ఉద్యోగులు సార్వత్రిక ఎన్నికల్లో తమ వంతు బాధ్యతను విజయవంతంగా నిర్వహించారని అన్నారు.

ఎన్నికల విజయవంతానికి ఉద్యోగుల సహకారం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, సహ అధ్యక్షులు హేమానాయక్ సంయుక్త కార్యదర్శి మధు రామకష్ట, మెడికల్ ఫోరం అధ్యక్షులు మాడిశెట్టి శ్రీనివాస్, యూనియన్ బాధ్యులు చిరంజీవి, ప్రశాంత్, చందు, మహేందర్, సలావుద్దీన్, నరేష్, కుమార్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

అంతర్ రాష్ట్ర దొంగ అరెస్టు, రిమాండ్

- 5 ద్విచక్రవాహనాలు స్వాధీనం
- వివరాలను వెల్లడించిన ఇన్‌స్పెక్టర్ గోపి



నవతెలంగాణ-హసన్‌పర్తి

సికింద్రాబాద్ మౌళాలికి చెందిన అంతర్ రాష్ట్ర దొంగను అరెస్టు చేసి అతని వద్ద ఐదు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపారు. గురువారం హసన్‌పర్తి పోలీసు స్టేషన్‌లో నిందితుడి అరెస్టు చూపి వివరాలను ఆయన వెల్లడించారు. హసన్‌పర్తి పోలీసు స్టేషన్ పరిధి బావుపేట క్రాసు రోడ్డు వద్ద వరంగల్ నగర పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి సూచన మేరకు ఎస్సైలు రాజు, సురేష్‌లు సంయుక్తంగా గురువారం వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఓ ద్విచక్రవాహనదారుడు నెంబరు లేని వాహనంతో వస్తుండగా అతన్ని ఆపి తనిఖీ చేయగా సికిందరాబాద్ జిల్లా మౌళాలికి చెందిన జన్ను సంతోష్‌గా గుర్తించారు. అతను గత కొంతకాలంగా మెకానిక్‌గా పనిచేస్తూ జల్సాలకు అలవాటు దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. అతనిపై అప్పటికే హైదరాబాద్, నల్గొండ, వరంగల్ పోలీసు స్టేషన్‌లలో సుమారు 40 దొంగతనాల కేసులలో నిందితుడిగా గుర్తించారు. అతన్ని అదుపులోకి తీసుకొని విచారించగా నేరం అంగీకరించగా అతని వద్ద నుంచి ఐదు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి వెల్లడించారు. నిందితుడిని చాకచక్యంగా పట్టుకోవడంలో నైపుణ్యం ప్రదర్శించిన ఎస్సైలు రాజు, సురేష్, క్రైం కానిస్టేబుల్ క్రాంతికుమార్, కానిస్టేబుళ్ల మధు, నాగరాజులను ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి అభినందించారు.


పేకాట స్థావరంపై పోలీసుల దాడి

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని సీతనాగారంలో గురువారం హసన్‌పర్తి పోలీసులు పేకాటస్థావరంపై దాడిచేసి రూ.1810 నగదు, 4 మొబైల్స్, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి వెల్లడిం చారు. వివరాల్లోకి వెళితే.. సీతనాగారం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు పక్కా సమాచారం మేరకు పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో ఆరుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద రూ.1810 నగదు, నాలుగు మొబైల్స్, ఒక ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ప్రజాసేవే లక్ష్యంగా కార్పోరేటర్లు పనిచేయాలి

- వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్



నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజమని ప్రజా తీర్పును స్వాగతిస్తూనే ప్రజాసేవే లక్ష్యంగా కార్పోరేటర్లు పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పిలుపునిచ్చారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధి గ్రేటర్ వరంగల్ కార్పోరేటర్లు, ముఖ్య నాయకులతో కలిసి హన్మకొండ హంటర్‌రోడ్డు పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డివిజన్ల అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడవద్దన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనీ సూచించారు. పార్టీ బలోపేతనికి కృషి చేస్తూ కార్యకర్తలకు అండగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇండ్ల నాగేశ్వరరావు, జక్కుల రజితశ్రీనివాస్, సిరంగి సునీల్, ఆవాల రాధికరెడ్డి, జన్ను శిభారాణిఅనిల్, గుగులోత్ దివ్యరాణిరాజు నాయక్, మునిగల సరోజన-కరుణాకర్, గుగులోత్ రవి నాయక్, ఈదురు అరుణ-విక్టర్, తూర్పాటి సులోచనసారయ్య, రైతు బంధు కో ఆర్డినేటర్ కంకణాల సంపత్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ గనిపాక విజయ్ తదితరులు పాల్గొన్నారు.

హంటర్ రోడ్డులో భూకబ్జాదారుల హల్‌చల్

- గుట్టను తొలిచి విలువైన స్థలంలో అక్రమ నిర్మాణాలు
- తొలగించడానికి వచ్చిన అధికారులపై దూషణలు
- పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకుంటామని బెదిరింపు





నవతెలంగాణ-హన్మకొండ

హంటర్ రోడ్ లో విలువైన భూములపై భూ కబ్జాదారుల కన్ను పడింది. ఎలాగైనా కబ్జా చేయాలని అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు ఈలోగా ఎన్నికలు వచ్చాయి. ఎన్నికల బిజీలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులందరూ నిమగ్నమై ఉన్నారు. ఇదే అదనుగా భావించిన భూకబ్జాదారులు హంటర్ రోడ్ లోని జేఎస్ఎంస్కూల్ పక్కన ఉన్న సర్వే నెంబర్ 96 4లో గుట్టను జెసిబి లతో రాళ్ళను తొలగించి రేకుల షెడ్లు వేసుకుంటున్నారు. ఆ ప్రాంతంలో గజం రూ. 50 వేలకు పైగా ఉంది అలాంటి విలువైన ప్రభుత్వ భూమిని హంటర్‌రోడ్‌లోని ఒక రాజకీయ నాయకుని అండదండలతో కొందరు వ్యక్తులు రేకుల షెడ్లు వేసుకుంటున్నారు. ఇదిగమనించిన స్థానికులు గురువారం గ్రేటర్ మున్సిపల్ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే అప్రమత్తమైన అధికారులు , హన్మకొండ, కాజీపేట తహశీల్దార్‌లు, గ్రేటర్ వరంగల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను తొలగించడానికి వాహనాలతో గురువారం ఉదయమే వచ్చారు. వెంటనే అక్కడ నిర్మాణాలు చేపట్టిన కొందరు మహిళలు అప్రమత్తమై ప్రభుత్వ అధికారులపై దురుసుగా ప్రవర్తించారు ఇష్టం వచ్చిన రీతిలో అధికారులపై విరుచుకుపడ్డారు. కొందరు మహిళలు పెట్రోలు బాటిల్లతో వచ్చి పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకుంటామని బెదిరించా రు. అధికారులు మాకు నోటీసులు ఇవ్వకుండా ఎలా కూలగొడతారని అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారు అధికారులపై మండిపడ్డారు. అధికారులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. కానీ పోలీసులు ఆలస్యంగా రావడంతో అధికారులు చేసేదేమీ లేక వెనుతిరిగారు.

అక్రమ నిర్మాణాల్లో ప్రధాన పార్టీ రాజకీయ నాయకుని హస్తం...

హనుమకొండ న్యూ శాయంపేట ప్రాంతానికి చెందిన ఒక రాజకీయ నాయకుని హస్తం ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. అతను హంటర్ రోడ్ లో ప్రభుత్వ భూమి ఎక్కడ ఉన్నా తానే వెనక ఉండి తన అనుచరులతో గుడిసెలు వేయించి తర్వాత అక్రమించు కుంటున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

పత్తా లేని మున్సిపల్ అధికారులు...

ప్రస్తుతం అక్రమ నిర్మాణాలు చేపడుతున్న ప్రాంతం హంటర్ రోడ్డు లోని ప్రధాన రోడ్డు పక్కనే అందరికీ బహిరంగంగానే కనబడుతుంది. అయినా ఈ ప్రాంతంలో ఉన్న మున్సిపల్ చైన్ మెన్లు కానీ టౌన్ ప్లానింగ్ అధికారులు కానీ చూడలేదంటే పలు అనుమానాలకు తావిస్తోంది. నగరంలోని మారుమూల ప్రాంతాల్లో కూడా చిన్న నిర్మాణాలు చేపట్టిన వెంటనే నిర్మాణాలను ఆపిన అధికారులు ప్రధాన రోడ్డుపైనే జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చూసి చూడనట్లు వ్యవహరించడం విస్మయం కలిగిస్తుంది.

ఇది ప్రభుత్వ భూమే.. కుడా అధికారులకు అప్పగించాం : విజయకుమార్, హనుమకొండ తహశీల్దార్

ఇది ముమ్మాటికి ప్రభుత్వ భూమే కానీ రెవెన్యూ శాఖ నుండి దీనిని కూడాకు అప్పగించాము వారు ఈ ప్రాంతాన్ని మ్యుటేషన్ చేసుకొని అభివద్ధి చేసుకోవాలి అక్రమ నిర్మాణాలను ఆపే బాధ్యత వారిదే అని అన్నారు

నోటీసులు ఇచ్చి అక్రమ నిర్మాణాలు తొలగిస్తాం : జి.రవీందర్, జీడబ్ల్యూఎంసీ డిప్యూటీ కమిషనర్, కాజీపేట సర్కిల్



ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేపట్టడం చట్టవిరుద్ధం. అసలు ప్రభుత్వ భూములపై నిర్మాణాలు చేపడుతున్న వారికి నోటీసులు ఇవ్వకుండానే నిర్మాణాలు తొలగించవచ్చు. కానీ వారి కోరిక మేరకు త్వరలో నోటీసులు జారీ చేసి అక్రమ నిర్మాణాలను తొలగిస్తామని అన్నారు. అధికారులపై తిరగబడడం దురదృష్టకరమని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎన్‌పీడీసీఎల్ సీఎండీ గోపాల్‌రావు రాజీనామా

నవతెలంగాణ-హనుమకొండ

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నమనేని గోపాల్ రావు గారు నేడు తన పదవి బాధ్యతలకు రాజీనామా చేసారు . తన రాజీనామా పత్రాన్ని ఇంధన శాఖ ప్రత్యేక కార్యదర్శికి పంపించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ... ఈ సుదీర్ఘ కాల ప్రయాణంలో తన పదవి సంతృప్తి ఇచ్చిందని అన్నారు . వినియోగదారులకు , రైతులకు సేవ చేసుకునే భాగ్యం కలిగిందని , నాకు సహకరించిన ప్రతి ఒక్క ఉద్యోగికి ధన్యవాదాలు తెలిపారు.

డిసెంబర్ 10న టైపిస్టు పరీక్ష

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

తెలంగాణ హైకోర్టు క్రింది న్యాయస్థానాల్లో ఉద్యోగాల కోసం నిర్వహించిన టైపిస్టు, కాపియిస్ట్ పరీక్షలు సాంకేతిక కారణాల వల్ల రద్దు చేసినట్లు ఇటీవల హైకోర్టు ప్రకటించిందని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. ఇట్టి టైప్ రైటింగ్ పరీక్షను మళ్ళీ డిసెంబర్ 10వ తేదీ ఆదివారం రోజున వివిధ జిల్లాలలో మళ్ళీ తెలంగాణ హైకోర్టు వారు నిర్వహించనున్నారని తెలిపారు. కావున అభ్యర్థులు హైకోర్టు వెబ్సైట్ నుండి హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకొని, సంబంధిత పరీక్షలకు హాజరుకావాలని తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని సిద్ధాపూర్‌లో అర్ధరాత్రి ఇంట్లో చొరబడి బయటకు వెళ్తున్న క్రమంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపారు. ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి, మాజీ ఎంపీటీసీ జనగాం కిరణ్ కథనం ప్రకారం మండలంలోని సిద్ధాపూర్‌కు చెందిన దూడల సాంబరాజుకు చెందిన ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తి బుధవారం అర్ధరాత్రి మద్యం మత్తులో చొరబడగా గుర్తించిన కుటుంబ సభ్యులు దొంగా దొంగా అంటూ కేకలు వేయగా భయంతో పరుగులు పెట్టగా కిందపడి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ జనగాం కిరణ్ డయల్ 100కు సమాచారం అందించి అపస్మారక స్థితికి చేరుకున్న గుర్తు తెలియని వ్యక్తికి మెరుగైన చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ ద్వారా ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎంజీఎం వైద్యులు తెలిపారు. మృతుడు సుమారుగా 40 నుంచి 45 సంవత్సరాల వయస్సు కలిగి, భూపాలపల్లి జిల్లా నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి ఫోటో కలిగిన దుస్తులు ధరించి ఉన్నట్లు ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపారు. మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీలో భద్రపర్చినట్లు ఆయన వెల్లడించారు. అచూకి తెలిసిన వారు హసన్‌పర్తి పోలీసు స్టేషన్ సెల్ నెం.8712685125 కి సమాచారం అందించి సహకరించాలని ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపారు. మాజీ ఎంపీటీసీ జనగాం కిరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి వెల్లడించారు.

భార్య కాపురానికి రావడం లేదని వికలాంగుడి ఆత్మహత్య



నవతెలంగాణ-హసన్‌పర్తి

భార్య కాపురానికి రావడం లేదని వికలాంగుడు పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. మండలంలోని మడిపల్లికి చెందిన దివంగత ముంజ రవీందర్‌కు ఇద్దరు భార్యలు. మొదటి భార్య సుజాతకు ముగ్గురు సంతానం, కూతురు మృతి చెందగా ఇద్దరు కుమారులు మూగ చెవిటి. మొదటి భార్య సుజాత చిన్న కుమారుడు ముంజ రాజేష్ (29) గౌడ కులవృత్తితో పాటు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రవీందర్ తన మొదటి భార్య సుజాత మృతి చెందగా పద్మను రెండవ వివాహం చేసుకోగా ఆమెకు కూతురు. 7 సంవత్సరాల క్రితమే రవీందర్ మృతి చెందగా పద్మ కుటుంబ బాధ్యతను నెట్టుకొస్తుంది. గత నాలుగు సంవత్సరాల క్రితమే రాజేష్‌కు వివాహం చేయగా అతని భార్య మూడు సంవత్సరాల నుంచి భార్యభర్తలు వేరువేరుగా ఉంటున్నారు. పెద్ద మనుషుల సమక్షంలో సర్ది చెప్పినప్పటికి రాజేష్ భార్య కాపురానికి రావడం లేదు. దీంతో మనస్థాపం చెందిన రాజేష్ బుధవారం వ్యవసాయ బావి వద్ద పురుగు మందు త్రాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా స్థానికులు చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించారు. ఎంజీఎం వైద్యులు చికిత్స అందిస్తుండగానే అదే రోజు రాజేష్ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎంజీఎం వైద్యులు తెలిపారు. మృతుడి సవతి తల్లి పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపారు.

గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా సీతక్క

- అభిమానులు, కార్యకర్తల కేరింతల నడుమ సీతక్క ప్రమాణస్వీకారం
- బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు





నవతెలంగాణ- ములుగు

రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్లో గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా ములుగు ఎమ్మెల్యే దనసరి అనసూయ సీతక్క అభిమానులు కార్యకర్తల కేరింతల నడుమ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. గురువారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన తెలంగాణ ప్రజా పాలన ప్రమాణస్వీకారంలో ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారంతోపాటు వివిధ శాఖల మంత్రులు ప్రమాణస్వీకారం చేశారు. కానీ సీతక్క ప్రమాణ స్వీకార సమయంలో ఎల్బీ స్టేడియంలో ఒక్కసారిగా అభిమానులు కార్యకర్తలు కేరింతలతో స్టేడియం మొత్తం మారుమూయింది. అభిమానుల కేరింతలను చూసి సీతక్క కొద్దిసేపు ప్రమాణ స్వీకరణ ను ఆపి అభిమానులకు కేరింతల చూసి సంతోషాన్ని వ్యక్తం వేశారు. అప్పటికే గవర్నర్ తమిళ్ సై సైగలతో ప్రమాణ స్వీకారాన్ని ప్రారంభించాలని సూచించారు. వెంటనే సీతక్క ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం సీతక్క ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిలుగా వచ్చిన సోనియాగాంధీ రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ లను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం పొందారు. ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అభిమానులు వేచి చూస్తున్నారని విషయం తెలుసుకొని అక్కడికి సీతక్క చేరుకున్నారు. అభిమానులు, కార్యకర్తలు సీతక్కను శాలువలు, భోగాలతో సత్కరించారు.

ములుగు లో సంబరాలు

సీతక్క నూతన మంత్రివర్గంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో ములుగు జిల్లా కేంద్రంలో కాసిందేవ్ పెట్ సర్పంచ్ అహ్మద్ పాషా ఆధ్వర్యంలో బాణ సంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ములుగు టౌన్ ప్రెసిడెంట్ చింతనిప్పుల బిక్షపతి, ఇమ్మడి రాజు యాదవ్ ఎల్లావుల అశోక్, దూడబోయిన వేణు, గందే శీను, పల్లె జయపాల్ రెడ్డి, బైకానిక్ ఐలయ్య, గంగ్రత్ జయకర్ తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తిలో కాంగ్రెస్ సంబురాలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తి బస్టాండులో కాంగ్రెస్ సంబురాలు అంబరాన్నంటాయి. మాజీ ఉపసర్పంచ్ బల్సుకూరి శ్రీనివాస్ కూతురు దివ్య టపాసులు పేల్చి సంబురాలను ప్రారంభించారు. కాంగ్రెస్ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారాన్ని పురస్కరించుకొని బస్టాండులో స్వీట్లు పంచి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జై కాంగ్రెస్ అంటూ నినాదాలతో హోరెత్తిండం కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, మాజీ అధ్యక్షుడు ఆరెల్లి వెంకటస్వామి, నాయకులు నస్నెంశెట్టి స్వామి, రుషి, పండ్ల వ్యాపారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని కలిసిన మండల నాయకులు

నవతెలంగాణ-దేవరుప్పుల



పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని మర్యాద పూర్వకంగా గురువారం మండల కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ లో కలిశారు. వీరిలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోనగిరి యాకస్వామి, సీతారాంపురం గ్రామ సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్‌లు కలిసి ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు .

శ్రీరాముడి స్థూపం ఆవిష్కరణ

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలం లోని జీడికల్ గ్రామంలో శ్రీ వీరాచల జీడికంటి శ్రీరామచంద్రస్వామి దేవాలయం లో శ్రీరాముని స్థూపాన్ని శ్రీదేవానాథ రామనుజ జీయర్‌స్వామి చేతుల మీద గురువారం ఆవిష్కరించారు .శ్రీ రామచంద్ర యంత్రం ప్రతిష్ట తోపాటు విగ్రహం ఏర్పాటుకు కృషి చేసామన్నారు. ఈకార్యక్రమంలో ఈఓ శేషభారతి, అర్చకులు గట్టు రంగచార్యులు, శ్రీనివాస్‌చార్యులు, కృష్ణమచార్యులు, మరళిదరచార్యులు, జూనియర్ అసిస్టెంట్ కెకె రాములు, సిబ్బంది భరత్, మల్లేశం, కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి అశోక్ రాజీనామా

నవతెలంగాణ-జఫర్ గడ్

మండలంలోని ముగ్తున్ తండా గ్రామంలోని శివారు చిన్న తండకు చెందిన వాంకుడోత్ అశోక్ నాయక్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు గురువారం మండల కేంద్రంలో ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అఖండ మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరుణంలో గ్రామ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరుతున్నట్లు తెలియజేశారు. గత జడ్పిటిసి ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ తరపున అతని భార్య పోటీ చేసి ఓడిపోయారు. మరలా కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యం పేదలకు న్యాయం జరుగుతుందని తెలియజేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా పాల్గొని మండల అభివృద్ధికి తోడ్పడుతానని దీమా వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ పార్టీ రాజీనామా సభ్యత్వాన్ని అందజేసినట్లు తెలియజేశారు

రైతులకు లేగ దూడల పంపిణీ



నవతెలంగాణ-దేవరుప్పుల

పరమేశ్వర గోశాల ఆధ్వర్యంలో మండలంలోని లకావాత్, తూర్పు తండా మండలం దేవరుప్పుల పరిధిలో రైతులకు తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ చేతుల మీదుగా గురువారం పది మంది రైతులకు ఉచితంగా ఇరవై కోడెదూడలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి రాష్ట్రానికి రైతు వెన్నెముక లాంటి రైతు వ్యవసాయ రంగంలో ఆదుకోవడం భరోసా కల్పించడం రైతుకు పశుసంపదను అందించడం కంటే ఇక గొప్ప సంపదలేదని, రైతులు గోవులను పెంచడం వలన వాటి నుండి వచ్చే పేడ మూత్రం ద్వారా సేంద్రీయ పద్ధతిలో పంటలు పండించుకుని అధికమైన దిగుబడులు పొందవచ్చన్నారు.ఫెస్టిసైడ్స్ వాడడం వలన భూమి సారవంతం దెబ్బతిని రానున్న భవిష్యత్ తరాలకు విషపూరితమైన నేలను అందించినవారమవుతామని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో అనేకచోట్ల రైతులకు ఉచితంగా కోడెదూడలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఇంకా మీ బంధువుల్లో గాని మీకు తెలిసిన వారు రైతులకు మేము సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని దేవాలయల్లో భక్తులు సమర్పించిన లేగ దూడలను రైతుల అభ్యున్నతికి ఇవ్వడం జరుగుతుందన్నారు . ఈకార్యక్రమం లో సూపరింటెండెంట్ దుర్గం రోజా, గ్రామ సర్పంచ్ లాకావత్ నెహ్రూ సత్తమ్మ, వార్డ్ మెంబర్ లకావాత్ కాంతి, గోశాల ప్రతినిధులు లాకవత్ అశోక్, భూక్యా లక్కు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ పేదలకు వైద్యం అందుబాటులో ఉండాలి: ఎస్సై శ్రీకాంత్



నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామీణ ప్రాంత పేదలకు వైద్యం అందుబాటులో ఉండే విధంగా వైద్యులు వైద్యాన్ని అందించాలని ఎస్సై తాళ్ల శ్రీకాంత్ సూచించారు. గురువారం పాలకుర్తిలో ఓం సార్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌ను ఎస్సై శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రులకు వైద్యానికి వచ్చే పేదలను ఆర్థికంగా ఇబ్బంది పెట్టకూడదని సూచించారు. వైద్యం అందించినప్పుడే ప్రజల్లో నమ్మకం కలుగుతుందన్నారు. ఆస్పత్రి వైద్యాధికారి, ప్రముఖ స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ ఆవిరినేని అపర్ణ మాట్లాడుతూ హంగులు ఆర్భాటాలతో వైద్యం పేరుతో ప్రజల వద్ద అధికంగా ఫీజులు వసూలు చేయడాన్ని నివారించేందుకు ప్రజలకు చేరువలో ఉండే విధంగా ఆసుపత్రిని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈకార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ ఆవిరినేని రణధీర్ రావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు లేగ దూడల పంపిణీ



నవతెలంగాణ-కొడకండ్ల

గోవులను పూజించడం సంరక్షించడం మనందరి బాధ్యత అని రాష్ట్ర గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ అన్నారు. గురువారం మండలంలోని నిలిబండతండా గ్రామంలో రైతులకు ఉచితంగా పది లేగ దూడను ఆయన చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా లేగ దూడలను పెంచడం వలన ఆవు పేడ ఆవు మూత్రంతో సేంద్రియ ఎరువులను తయారు చేసేదని, ఈ సేంద్రియ ఎరువుల తయారీ వల్ల రైతుల పంట పొలాల్లో దిగుబడి ఎక్కువగా వస్తుందన్నారు. ప్రతి వ్యక్తి మానవ ధర్మంగా ఆవులను పెంచాలని సూచించారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భూక్య విమల సోమాని, వార్డు సభ్యులు జిల్లా గోశాల అధ్యక్షుడు యాకన్న, మండల గోశాల అధ్యక్షుడు రాములునాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కలిసిన సంపత్

నవతెలంగాణ-లింగాలఘనపురం

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మర్యాదపూర్వకంగా గురువారం కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సేవెల్లి సంపత్ కలిశారు.



అంధకారంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం

పట్టించుకోని ఆర్అండ్‌బీ అధికారులు

నవతెలంగాణ-పాలకుర్తి

సాధారణ ఎన్నికల్లో భాగంగా ఈనెల 3న వెలువడిన ఎన్నికల ఫలితాల్లో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఓటమి చెందడంతో గత నాలుగు రోజులుగా మండల కేంద్రంలో గల క్యాంపు కార్యాలయం అంధకారంలో ఉన్నది. క్యాంపు కార్యాలయంలో ఉన్న సామాగ్రిని తరలించినట్లు సమాచారం. ఆర్అండ్ బి పరిధిలో ఉన్న క్యాంపు కార్యాలయాన్ని ఆర్అండ్ బి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గత నాలుగు రోజులుగా అధికారులు క్యాంపు కార్యాలయంలో ఉన్న విద్యుద్దీపాలను వెలిగించకపోవడంతో క్యాంపు కార్యాలయం చీకటిని తలపిస్తుంది. సాధారణ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం నుండి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరాజయం కావడంతో అదే రోజు క్యాంపు కార్యాలయంలో ఉన్న సామాగ్రిని తరలించినట్లు చర్చ జరుగుతుంది. ఈ విషయంపై ఆర్అండ్‌బి డిఈ జీవన్ కుమార్‌ను వివరణ కోరగా క్యాంపు కార్యాలయంలో ఉన్న సామాను తీసుకెళ్లింది వాస్తవమేనని తెలిపారు. విద్యుత్ దీపాలు వెలిగే విధంగా సిబ్బందిని ఆదేశిస్తామన్నారు. ఆర్అండ్ బి పరిధిలో ఉన్న క్యాంపు కార్యాలయం అంధకారంలో ఉండడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలిచింది. నూతన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి మకాం మార్చే వరకు క్యాంపు కార్యాలయం అంధకారంలో లేకుండా చూడాల్సిన బాధ్యత ఆర్అండ్‌బి అధికారులపై ఉన్నది. ఇప్పటికైనా ఆర్అండ్‌బి అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



కామ్రేడ్ చింతల రంగయ్య మృతికి సీపీఎం నాయకుల ఘన నివాళి



నవతెలంగాణ-బచ్చన్నపేట

సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ చింతల రంగయ్య మృతికి సీపీఎం పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. గురువారం ఉదయం ఆరు గంటల సమయాన గత కొంతకాలంగా అనారోగ్యంగా ఉంటూ చింతల రంగయ్య పరమపదించినారు. చింతల రంగయ్య మతికి సీపీఎం పార్టీ జనగామ సిద్దిపేట జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించి రంగయ్య భౌతిక కాయం పై సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జనగామ జిల్లా కార్యదర్శి మూకు కనకారెడ్డిలు ఎర్ర జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చింతల రంగయ్య గత 30 సంవత్సరాలుగా సీపీఎం పార్టీలో ఉంటూ అనేక పోరాటాలలో, ఉద్యమాలలో పాల్గొని సీపీఎం పార్టీ నాయకత్వంలో పేద ప్రజలకు అండగా నిలబడ్డాడని అటువంటి మహా నాయకుడు మా మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని, రంగయ్య మరణం సీపీఎం పార్టీ ఉద్యమాలకు పోరాటాలకు తీరనిలోటన్నారు. ప్రగాఢ సంతాపం తెలియజేశారు వారి కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, జిల్లా నాయకులు కొంగరి వెంకట్రావు, సుంచు విజేందర్, మండల నాయకులు కంత్రి ఐలయ్య అన్నబోయిన రాజు, బాల నారాయణ, అశోక్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రాపర్తి సోమయ్య

నవతెలంగాణ-జఫర్‌గడ్

మిగ్‌జాం తుఫాన్ వల్ల రాష్ట్రంలో అనేక జిల్లాల్లో చేతికొచ్చిన పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ప్రకటన విడుదల చేస్తూ తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంటల నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లించాలని,. మిగ్‌జాం తుఫాన్ వల్ల రాష్ట్రంలో అనేక జిల్లాల్లో చేతికొచ్చిన పంటలు దెబ్బతిన్నాయి. రైతులు తీవ్రంగా నష్టపోయారు. పంట నష్టాన్ని అంచనా వేసి తక్షణమే రైతాంగానికి పరిహారం అందించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నదన్నారు.. ఒకేసారి 18 సెంటి మీటర్లకు పైగా వర్షం కురవడంతో చేతికొచ్చిన పంటలు దెబ్బతిన్నాయి. ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, వరంగల్, కరీంనగర్, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వరి, పత్తి, మిర్చి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అదే విధంగా టమాట, వంగ, బీర, బెండ తోటలు కూడా దెబ్బతిన్నాయి. చేతికొచ్చిన పంట దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆవేదకు గురౌతున్నారు. కల్లాల్లో ఉన్న వరి తడిసిపోవడంతో మొలకలొచ్చే పరిస్థితి ఏర్పడింది. అదే విధంగా కల్లాల్లో ఉన్న మిర్చి కూడా తడిసి తీవ్రంగా నష్టం వాటిల్లింది. కోత దశలో ఉన్న వరి పంట కూడా నేలరాలి దెబ్బతిన్నది. రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టాన్ని తక్షణమే అంచనా వేసి నష్టపోయిన ఆహార పంటలకు ఎకరాకు రూ.20,000, వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.40,000లు చెల్లించాలని కోరారు. వర్షాల వల్ల మరణించిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారానికి తరలిన కాంగ్రెస్ శ్రేణులు







నాయకుల సంబరాలు

నవతెలంగాణ-పాలకుర్తి

సాధారణ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడంతో మండలంలోని కాంగ్రెస్ శ్రేణులు హైదరాబాద్ కు తరలి వెళ్లారు. అనంతరం పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి సంబరాలు జరిపారు. మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన బానోతు శ్రీను నాయక్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని పాలకుర్తి నియోజకవర్గంలో యశస్విని రెడ్డి ఎమ్మెల్యేగా గెలవాలని కోరుతూ అరగుండు పరమేశంతో ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా యశస్వినిరెడ్డి గెలవడంతోపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో మొక్కులు తీర్చుకొని అరగుండు అర మీసాన్ని పూర్తిగా తీసివేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, మాజీ జెడ్పిటిసి గుగులోతు వాసు నాయక్, మాజీ సర్పంచ్‌లు వెంకటేష్, సుధాకర్ గౌడ్, ఆలయ మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, మాజీ డైరెక్టర్ లోనే శ్రీనివాస్, ఐలేష్ యాదవ్, కుమార్, ఇంద్రారెడ్డి, తిరుపతి నాయక్, పెనుగొండ రమేష్, కామారపు సునీల్, పన్నీరు వెంకన్న , గాదెపాక భాస్కర్, గుగులోతు రమేష్, అడ్డూరి రవీందర్ రావు, జనగాం జిల్లా గిరిజన శక్తి ప్రధాన కార్యదర్శి లావుడియా, తిరుపతి నాయక్, సురేష్ నాయక్, నరహరి నాయక్ పాల్గొన్నారు.

తరిగొప్పుల:

ఎనుముల.రేవంత్ రెడ్డి గురువారం తెలంగాణ రెండవ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నియంతపాలనకు స్వస్తి చెప్పి ప్రజల పాలన ప్రారంభమైందని సంబరాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు వగల బోయిన యాదగిరి గౌడ్, లుకా, గోరంతల వీరన్న, జోసెఫ్, నర్సింహులు గౌడ్, శ్రీను, రాజేష్, రమేష్, నవీన్, పల్సాన్ తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తిలో కాంగ్రెస్ సంబరాలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తి బస్టాండులో కాంగ్రెస్ సంబురాలు అంబరాన్నంటాయి. మాజీ ఉపసర్పంచ్ బల్సుకూరి శ్రీనివాస్ కూతురు దివ్య టపాసులు పేల్చి సంబురాలను ప్రారంభించారు. కాంగ్రెస్ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారాన్ని పురస్కరి ంచుకొని బస్టాండులో స్వీట్లు పంచి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జై కాంగ్రెస్ అంటూ నినా దాలతో హెూరెత్తిండం కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నిం పింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, మాజీ అధ్యక్షుడు ఆరెల్లి వెంకటస్వామి, నాయకులు నన్నెంశెట్టి స్వామి, రుషి, పండ్ల వ్యాపారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





వంగాల చిరంజీవి మృతదేహాన్ని సందర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

అండగా ఉంటానని హామీ.. శోకసంద్రంలో గ్రామస్తులు. .

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని ధర్మపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువజన నాయకుడు వంగాల చిరంజీవి బుధవారం రాత్రి బైక్ యాక్సిడెంట్‌లో మరణించగా జనగామ ఏరియా ఆస్పత్రిలో వంగాల చిరంజీవి మృతదేహాన్ని చూసి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కంటతడి పెట్టుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రామిరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశం, మండల నాయకులు కొల్లూరి సోమన్న, చింత రవి, ఏల సుందర్, సుడిగేల హనుమంత్, కోతి ప్రవీణ్, జోగు సోమనర్సయ్య, గడ్డం రాజు, మేడ వెంకటేష్, యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లోనే పౌష్టికాహారం



నవతెలంగాణ-పాలకుర్తి

అంగన్వాడి కేంద్రాల్లోనే గర్భిణీలకు, బాలింతలకు, శిశువులకు పౌష్టికరమైన ఆహారం అందుతుందని స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారిని జయంతి అన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఈరవెన్ను సెక్టార్ పరిధిలోగల దుబ్బతండా ఎస్సీ గ్రామంలో గల మినీ అంగన్‌వాడీ కార్యకర్త ధారావత్ లలితకు గురువారం శ్రీమంతం నిర్వహించారు. ఈసందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మల్లీశ్వరితో కలిసి జయంతి మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు, శిశువులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు స్ఫూర్తిగా ఉండాలని సంకల్పంతో ఈరవెన్ను సెక్టార్ ఆధ్వర్యంలో దుబ్బ తండా ఎస్సీ మినీ అంగన్‌వాడీ కార్యకర్తకు శ్రీమంతం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అరుణ, వీరమని, కవిత, శోభారాణి, శోభ తో పాటు అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం ప్రమాణస్వీకారోత్సవానికి తరలివెళ్లిన నాయకులు

నవతెలంగాణ-హసన్‌పర్తి



హైదరాబాద్‌లో గురువారం మధ్యాహ్నం కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ నేత రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం సందర్భంగా హసన్‌పర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహెందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తంగెల్లపల్లి తిరుపతి, మాజీ ఉపసర్పంచ్ బండ చంటిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు వట్టె శ్రీనివాస్‌రెడ్డి, రామంచ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రిగా శ్రీధర్‌బాబు ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ నూతన సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవంలో భాగంగా రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రిగా జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యేగా ఐదోవసారి విజయం సాధించిన దుద్దిళ్ల శ్రీదర్ బాబు గురువారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ప్రమాణ స్వీకారం చేశారు.రాష్ట్ర గవర్నర్ తమిళిసై ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ స్వీకారోత్సవానికి మంథని నియోజకవర్గం నుంచే కాకుండా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో దుద్దిళ్ల అభిమానులు తరలివెళ్లారు.



నూతన ఎమ్మెల్యేలను కలిసిన వడ్లమూడి సురేష్

నవతెలంగాణ-బయ్యారం



కాంగ్రెస్ పార్టీ నూతన ఎమ్మెల్యేలను గురువారం కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు, సత్తుపల్లి ఎన్నికల ఇంచార్జ్ వడ్లమడి సురేష్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. హైదరాబాద్ హోటల్ హేల్లాలో ఇలందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమాయి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిలను మర్యా దపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా జడ్పీ చైర్మన్ బిందు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-బయ్యారం



మహబూబాబాద్ జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కుమారి అంగోత్ బిందు పుట్టిన రోజు సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అధ్వర్యంలో కేక్ కట్ చేసి బిందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ తాత గణేష్, సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, ఎంపీటీసీ జరుపుల కవిత - శ్రీనివాస్, సర్పంచ్ లు, ఎంపిటిసిలు, సొసైటీ డైరెక్టర్లు, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

నవతెలంగాణ-బయ్యారం



నూతనంగా కొలువుదీరిన రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి మాట నిలబెట్టుకోవాలని టీఎస్ టిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.భద్రు నాయక్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ గత ప్రభుత్వ పాలకులు ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలు అవలంభించి విద్య వ్యవస్థను విధ్వంసం చేశారన్నారు. ఫిట్ మెంట్ కేవలం 5 శాతం ఇచ్చిన ఘనత చరిత్రలో కేవలం కేసీఆర్‌కే దక్కుతుందని వారు ఎద్దేవా చేశారు. కొత్త ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులను విస్మరించకుండా వారు ఇచ్చిన హామీలు సిపిఎస్ రద్దు చేసి, ఓపిఎస్ కొనసాగించడం, పెండింగ్ లో ఉన్న 3 డీఏలను వెంటనే మంజూరు చేయడం, ప్రతి నెల 1వ తేదీన జీతాలు అందించాలని, జీవో ఎంఎస్ 317 బాధితులకు న్యాయం చేయడం తదితర వాటిని నెరవేర్చి ఉద్యోగ, ఉపాధ్యాయ ఫ్రెండ్లీ ప్రభుత్వంగా కొనసాగాలని ఆయన కోరారు.

ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం: మాజీ ఎమ్మెల్యే హరిప్రియా



నవతెలంగాణ-బయ్యారం/గార్ల:

సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి స్వీకరిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియనాయక్, మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ కుమారి అంగోత్ బిందులు మాట్లాడుతూ దశాబ్ద కాలంలో కేసిఆర్ నాయకత్వంలో ఈప్రాంతంలోని ప్రధాన సమస్యల పరిష్కారంలో భాగస్వామ్యులమైనందుకు అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసి అభివృద్ధికీ బాటలు వేశామని తెలిపారు. ఏది ఏమైనా ప్రజా తీర్పును గౌరవిస్తున్నామని, ప్రజా తీర్పును శిరసావహించి ప్రతిపక్ష పాత్రను సమర్థవంతంగా పోషించి ప్రజల పక్షాన నిలబడి ఈప్రాంత అభివృద్ధికి కృషి చేస్తామని, ఫలితం ఏదైనా ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి మా వంతు కృషి చేస్తామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. ఈసమావేశంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు, వైస్ఎంపీపీ తాత గణేష్, గార్ల మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, సొసైటీ వైస్‌చైర్మన్ గంగుల సత్య నారాయణ, ఎంపీటీసీ రమేష్, కవిత-శ్రీనివాసు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, గ్రామ, మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ ఎస్ కార్యకర్తలు అధైర్యే పడవద్దు అండగా ఉంటా

ఎన్నికలలో పాల్గొన్న పార్టీలకు గెలుపోటములు సహజమని బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఎన్నికలలో పార్టీ ఓడిపోవడం పట్ల అధైర్యపడవద్దని మీకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ అండగా ఉంటామని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరి ప్రియా అన్నారు. స్థానిక బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో ఇల్లందు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసానని అయినప్పటికీ ప్రజలు ఎన్నికలలో ఇచ్చిన తీర్పుకు కట్టుబడి ఉంటానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేయాలని, కొంత కాలం వేచి చూసాక హామీలు అమలు చేయకుంటే ప్రతి పక్ష పార్టీగా ప్రజలతో కలిసి ప్రభుత్వంపై పోరాటాలు చేస్తామని చెప్పారు. నియోజకవర్గ ఎమ్మెల్యేగా కోరం కనకయ్య గెలుపు పట్ల హర్షం వ్యక్త చేస్తూ ఎమ్మెల్యే కనకయ్యకు అభినందనలు తెలిపారు. గత అయిదేండ్లలో నియోజకవర్గంలో రాగ ద్వేషాలు లేకుండా పాలనా అందించామని కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా నియోజకవర్గంలో మంచి పాలన అందించేందుకు కృషి చేయాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ గెలుపునకు శాయ శక్తులా కృషి చేసిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసమావేశంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అంగోత్ బిందు, ఎంపిటీసిల ఫోరం కన్వీనర్ శీలంశెట్టి రమేష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, సర్పంచ్‌లు భూక్య మోతీలాల్, రత్నావత్ శంకర్, బి.శ్రీను, ఆలయ కమిటి చైర్మన్ బానోత్ అమర్‌చంద్, నాయకులు గణేష్, బుడిగ మురళి, బి.లక్ష్మారెడ్డి, భాస్కరరావు, కె. రమేష్, కోట ఉత్తరయ్య, జి.వెంకటేష్, వి.వెంకటేశ్వర్లు, ఎస్.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల తనిఖీ



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని అయోధ్య పురం తీగల వేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా మహబూబాబాద్ జిల్లా వైద్యాధికారి ఏ.అంబరీష తనిఖీ చేపట్టారు. మొదట అయోధ్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్య అధికారి పలు రికార్డులను పరిశీలించారు. వైద్య సిబ్బందితో మాట్లాడారు పలు వైద్య శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పలు కార్యక్రమ నిర్వహణపై ఆరాతీశారు. విధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అయోధ్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఉప కేంద్రాల లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. తదుపరి తీగలవేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బోల్లపల్లి గ్రామంలోని ఉప ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. వైద్య సిబ్బందితో మాట్లాడారు తదుపరి తీగలవేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. ఈ తనిఖీల్లో అయోధ్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి యమునా, తీగల వేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాంబాబు, హెచ్ఈఓ లోక్యా నాయక్, జిల్లా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నూతన ఎమ్మెల్యే మురళీనాయక్‌ను కలిసిన మండల ప్రచార కార్యదర్శి ఎండీ.మౌలానా



నవతెలంగాణ-నెల్లికుదురు

రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి హైదరాబాదుకు వచ్చిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపినట్లు కాంగ్రెస్ పార్టీ నెల్లికుదురు మండల ప్రచార కార్యదర్శి ఎండి. మౌలానా గురువారం తెలిపాడు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు తెలంగాణ ఏర్పాటు చేయడం కోసం ఆత్మబలి దానాలు చేసుకుంటున్న క్రమంలో తల్లి సోనియా గాంధీ వెంటనే తెలంగాణను ప్రకటించిందని, ఆరుణం తీర్చుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రజానీకం కాంగ్రెస్ పార్టీకి పట్టణం కట్టిందన్నారు అందులో భాగంగా మా మహబూబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్‌ను పార్టీ కార్యకర్తలు ఏకధాటిపైకి వచ్చి అధిక మెజార్టీ ఇచ్చి గెలిపించుకున్నామన్నారు. అందుకోసం ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపామన్నారు. మురళి నాయక్ గెలుపుతో ఈప్రాంతం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మదనతుర్తి గ్రామ మాజీ ఉపసర్పంచ్ గోపకాని యాకన్న, మండల కోశాధికారి గుండెపాక ప్రశాంత్, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు వెంకన్న ఏర్పుల మురళి గోపగాని చిన్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవం పట్ల హర్ష వ్యక్తం



నవతెలంగాణ-నెల్లికుదురు

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవీకి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం ఉత్సవం చేసిన సందర్భంగా హర్ష వ్యక్తం ప్రకటిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఆకల కొమురెల్లి తెలిపాడు. మండల కేంద్రంలో ఆ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరికుంట్ల మోహన్ అందరితో కలిసి సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని వర్గాలకు న్యాయం జరిగిందనే ఉద్దేశంతో ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు అహర్నిశలు కృషి చేసి గెలుపు కోసం ముందుండి పోరాడిన కార్యకర్తలకు కృతజ్ఞతలఅన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తోనే తెలంగాణ సమగ్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు మహబూబాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ప్రత్యేక చొరవ తీసుకొని కోట్లాది రూపాయల నిధులు తీసుకువచ్చి ఈప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తారన్నారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు హెచ్.మల్లేష్ గ్రామ ప్రధాన కార్యదర్శి ఆకుల నాగన్న, గ్రామ కార్యదర్శి మంచాల వెంకన్న బూర్గుల రజిని కుమార్, తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ నష్టాన్ని అంచనా వేసి రైతాంగాన్ని ఆదుకోవాలి: సీపీఐ

నవతెలంగాణ-మహబూబాబాద్



గత రెండు రోజుల క్రితం తుఫాను ప్రభావంతో పంట నష్ట పోయిన పంటలను, కల్లాలను పరిశీలించడానికి అధికారులను పంపించాలని పంట నష్టం అంచనా వేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి డిమాండ్ చేశారు గురువారం మహబూబాబాద్ మండలంలోని వివిధ గ్రామాలలో సీపీఐ ప్రతినిధి బృందం పరిశీలించింది.. ఈసందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి మాట్లాడుతూ నష్ట పోయిన పంటలను, కల్లాలను అధికారులు పరిశీలించాలన్నారు. ఐకేపీ కేంద్రాల్లో ధాన్యాన్ని వెంటనే కొనాలన్నారు. తడిసిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొని ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమం లో సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి బి.అజయ్ సారథిరెడ్డి, తండ సందీప్, పొలగాని శ్రీను, శేఖర్, తండ సతీష్, విజయ్, పెరుగు కుమార్, రేశపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, వీరవెల్లి రవి, మహమూద్‌లు పాల్గొన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం సందర్భంగా కాంగ్రెస్ నాయకుల సంబరాలు

నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. గురువారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర బాణ సంచాలు కాలుస్తూ డిజె సౌండ్ తో సంబరాలు జరుపుకొని కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాజుద్దీన్ మాట్లాడుతూ మరిపెడ మండలంలో కాంగ్రెస్ కార్యకర్తల కష్టం ఫలితమే డాక్టర్ జాటోత్ రామచందర్‌నాయక్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపుకు నాంది పలికిందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణతో ఉండాలని ఈసందర్భంగా తాజుద్దీన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ అబ్జల్, అప్సర్ పాషా, అజీజ్, లక్ష్మీనారాయణ, నిర్మల్ రాజ్, సలీం, పెన్ పవర్ సురేష్, శాన్వాజ్, దస్రు నాయక్, కారంపూడి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ కోదండరాంకు సముచితస్థానం కల్పించాలి



టీజేఎస్ మండల కన్వీనర్ బాణాల నాగరాజు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రంలో తెలంగాణ జేఏసీ చైర్మన్, టీజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాంకు నూతన కాంగ్రెస్ ప్రభుత్వంలో సముచిత స్థానాన్ని కల్పించాలని టీజేఎస్ కేసముద్రం మండల కన్వీనర్ బాణాల నాగరాజు విజ్ఞప్తి చేశారు. కేసముద్రం మండల కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రెండవ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎనుముల రేవంత్‌రెడ్డికి టీజేఎస్ పక్షాన శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వం లాగా కాకుండా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పడిన నూతన కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ ఉద్యమానికి సారథ్యం వహించిన ప్రొఫెసర్ కోదండరామ్‌కు ప్రాధాన్యత నివ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై అహర్నిశలు శ్రమించి రాష్ట్ర సాధనలో ప్రధాన భూమిక పోషించడమే కాకుండా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు కోసం ఎన్నికల్లో మద్దతు ప్రకటించారని గుర్తు చేశారు. తెలంగాణ కోసం అహర్నిశలు పోరాడిన ఉద్యమకారులందరిని ప్రభుత్వం తరపున తగు సత్కారంతో గుర్తింపునివ్వాలన్నారు. కొలువుదీరబోతున్నటువంటి ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలందరిని ఒకే విధంగా చూస్తూ వెళ్లాలన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి ప్రజాభిమానాన్ని చూరగొనాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో టిజేఏసీ మండల సభ్యులు జి. రాజు, ఎండి చాందు, జి.రమేష్, రోహిత్, మహేష్, గణేష్. సిహెచ్, జీవిత, ప్రియా, రమ్య, యాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ



నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలం స్టేజి తండ గ్రామపంచాయతీ పరిధిలో కుడియ తండాలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. గురువారం అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమానికి టీచర్ కుమ్మరి కుంట్ల జ్యోతి గర్భిణీలను ఆకుకూరలు, పప్పుదినుసులు, కోడిగుడ్లు పాల ప్యాకెట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఆడపిల్లలను సంరక్షించుకోవడం మనందరి బాధ్యత అని సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు జాటోత్ ప్రమీల, గర్భిణీలు, జే.మధుశ్రీ, జె.దేవి, సెంటర్ ఆయమ్మ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే మురళీ నాయక్‌కు మంత్రివర్గంలో చోటు కల్పించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్



మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్‌కు మంత్రివర్గంలో చోటు కల్పించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి శంతన్ రామరాజు డిమాండ్ చేసాడు. గురువారం ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో శంతన్ రామరాజు ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. తొలుత ఎమ్మెల్యే తల్లిదండ్రులతో శంతన్ రామరాజు కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో గత దశాబ్ద కాలంగా ప్రజా హక్కుల విధ్వంసం జరిగిందన్నారు. ప్రజా కంతక ప్రభుత్వాన్ని పాతరేసి ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం రాష్ట్రానికి శుభసూచకమని ఆశాభావం వ్యక్తంచేశారు. అయిదు కోట్ల ప్రజల ఆశాదీపం ఏనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా గురువారం ప్రమాణస్వీకారం చేయడం ఇందిరమ్మ రాజ్యానికి పునాది అని అన్నారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమానికి ఊపిరి లూదిన మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్‌కు మంత్రిపదవి ఇస్తే వెనుకబడిన ఈప్రాంతం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఎలాంటి స్టార్ క్యాంపెయింగ్ లేకుండా తానే ఒక సూపర్ స్టార్, రెబల్ స్టార్, పవర్ స్టార్, మెగాస్టార్ గా అన్నీ స్టార్లు తానే అయి అఖండ విజయం సాధించాడన్నారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు మానుకోటలో మీటింగులు పెట్టినా ధైర్యంతో ముండడుగువేసి ప్రజల ఆశీర్వాదం అందుకున్న ఎమ్మెల్యే మురళీనాయక్ మంత్రిగా అర్హుడే అని అన్నారు. ఎమ్మెల్యే మురళీనాయక్‌కు ఎవరి దయాదాక్షిణ్యాలతో టికెట్ రాలేదని ప్రజల్లో ఉన్న చరిష్మాకు తోడు జిల్లా అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి సహకారంతో వచ్చిందన్నారు. . ఇరవైయ్యేండ్లుగా ప్రజలకు వైద్యం చేస్తున్న మురళి నాయక్ సమాజంలో ఉన్న రుగ్మతలను నయం చెయ్యడానికి ఎమ్మెల్యేగా వచ్చాడన్నారు. ఎంతో వెనుకబడ్డ మానుకోటలో ఆశించిన అభివృద్ధి జరగలేదని ఇకముందు జరగాలంటే మంత్రి పదవీ ఇవ్వక తప్పదన్నారు. మానుకోటను దత్తత తీసుకొని అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఏదేమైనా ఈప్రాంత అభివృద్ధికి ఎమ్మెల్యే మురళీ నాయక్ కు ప్రజలు అండగా ఉన్నారన్నారు.

మర్రిపెడ మున్సిపాలిటీలో కొనసాగిన కాంగ్రెస్ హవా..!

నవతెలంగాణ-మరిపెడ

డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మున్సిపాలిటీలో కాంగ్రెస్ హవా కనపడింది, అన్ని పోలింగ్ బూతుల్లో కాంగ్రెస్ ఆదిత్యత సాధించింది. 217 పోలింగ్ బూత్ లో బిఆర్ఎస్ కు 214 ఓట్లు,కాంగ్రెస్ కు593 ఓట్లు రాగ 379 ఓట్లు కాంగ్రెస్ కు మెజార్టీ వచ్చింది. అట్లాగే 218 బూత్ లో బి ఆర్ ఎస్ కు 279 ఓట్లు రాగా, కాంగ్రెస్ కు 537 ఓట్లు వచ్చి,266 మెజార్టీ సాధించింది, 219లో బి ఆర్ ఎస్ కు244 ఓట్లు రాగా కాంగ్రెస్ కు 631 ఓట్లతో 387 మెజార్టీ సాధించింది, 220 బూత్ లో బిఆర్ఎస్ కు 296 ఓట్లు రాగా, కాంగ్రెస్ కు 432 ఓట్లు, 136 ఓట్లు కాంగ్రెస్ కు మెజార్టీ, 221బూత్ లో బిఆర్ఎస్ కు 253 ఓట్లు రాగా, కాంగ్రెస్ కు 587 ఓట్లు వచ్చాయి, మెజార్టీ 334 ఓట్లు,222 బూత్ లో బిఆర్ఎస్ కు 249 ఓట్లు రాగా, కాంగ్రెస్ కు 851 ఓట్లతో 602 మెజార్టీ, 223 బూత్ లో బి ఆర్ ఎస్ కు 265 ఓట్లు, కాంగ్రెస్ కు 575 ఓట్లు వచ్చి 310 ఓట్ల మెజార్టీ, 224బూత్ లో బి ఆర్ ఎస్ కు 314 ఓట్లు, కాంగ్రెస్ కు 629 ఓట్లు రాగా 315 మెజార్టీ సాధించింది, 225బూత్ లో బిఆర్ఎస్ కు 349 ఓట్లు రాగా కాంగ్రెస్ కు 492 ఓట్లు వచ్చాయి 315 కాంగ్రెస్ మెజార్టీ, ,226బుత్ లో బిఆర్ఎస్ కు 263 రాగా, కాంగ్రెస్ కు 459 ఓట్లు వచ్చి 196 మెజార్టీ, 227బూత్ లో బి ఆర్ ఎస్ కు 240 ఓట్లు, కాంగ్రెస్ కు 549 రాగ, 286 మెజార్టీ , 228బూత్ లో బి ఆర్ ఎస్ కు 243 ఓట్లు రాగా, కాంగ్రెస్ కు 799 ఓట్లు వచ్చి 556 ఓట్ల తో కాంగ్రెస్ మెజార్టీ సాధించింది. బిఆర్ఎస్ ఒక్క పోలింగ్ ఆదిత్యతో సాధించలేక పోయింది. మొత్తం మున్సిపాలిటీలో కాంగ్రెస్ 3910 మెజార్టీ సాధించింది. కనీసం ఒక బూతులో కూడా బిఆర్ఎస్ ముందుకు రాలేక పోయింది. దీని గల కారణాలు అనేకం చర్చ జరుగుతున్నాయి, స్థానిక చైర్మన్, కొంత మంది వార్డు కౌన్సిలర్ల వ్యతిరేకత ను ప్రజలు ఓట్ల ద్వారా తన ఆవేదన ను చూపినట్లు తెలుస్తుంది. మున్సిపాలిటీలో ఇంటి పన్నుల ద్వారా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఓటర్లు ఎన్నికల ప్రచారంలో అక్కడక్కడ ఆవేదన చెందారు. మున్సిపల్ కౌన్సిల్ తీర్మానానికి వ్యతిరేకంగా తైబజార్ పేరుతో అంగడిలో అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు కూరగాయల వ్యాపారస్తులు , పండ్లు పూలు, చిరు వ్యాపారులు, పలు సందర్భంలో ఆవేదన చెందారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ఇస్తామని చెప్పి, నేటికీ ఇల్లు ఇవ్వకుండా, లబ్ధిదారులకు డబ్బులు చెల్లించకుండా ఉండడంతో అందులో జరిగిన అవినీతి అక్రమాలు పట్టణంలో గత ఆరు నెలల నుండి చర్చ జరుగుతుంది, ఏదేమైనప్పటికీ కోట్ల రూపాయల ఖర్చు చేసి మున్సిపల్ అభివృద్ధికి కొంత ప్రయత్నం జరిగిన ఓటర్లు పెద్దగా గుర్తించలేదు. 15 వార్డులల్లో కౌన్సిలర్లు స్థాయికలిగిన నాయకులు ఉన్న ఓట్లను పోగు చేసుకోవటంలో వైఫల్యం చెందినట్లు పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు.

కెసీఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



నవతెలంగాణ-మరిపెడ

ఎర్రవెల్లి, బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును గురువారం బీఆర్ఎస్ జిల్లాఅధ్యక్షులు మహబూబాబాద్ జిల్లా పార్లమెంటు సభ్యురాలు మాలోత్ కవిత, డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శాసనసభ్యులు డిఎస్ రెడ్యానాయక్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. డోర్నకల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఓటమికి గల కారణాలను కెసిఆర్ ఆరా తీసి వివరాలను సేకరించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా నాయకులు అయూబ్ పాషా, తదితరులు ఉన్నారు.

బేటి బచావో బేటి పడావో అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-మరిపెడ



మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలం, వీరారం గ్రామములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "జిల్లా మహిళా సాధికారతకేంద్రం" ఆధ్వర్యంలో "బేటి బచావో" "బేటి పడావో" అవగాహన కార్యక్రమం గురువారం నిర్వ హించారు. ఈకార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెష లిస్ట్ నలమాస అరుణ మాట్లా డుతూ పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించారు. అమ్మాయిలకు రక్షణ కరువైందని వారి పట్ల లింగ వివక్షత చూపుతున్నారన్నారు. అలా కాకుండా అమ్మాయిలను కూడా అబ్బాయిలతో సమానంగా చూడాలని ముందుగా తల్లి దండ్రులు పిల్లల పట్ల వివక్ష చూపకూడదని తల్లిదండ్రులు సమానంగా చూసినట్లయితే సమాజంలో కూడా వీరిని గౌరవంగా చూస్తారన్నారు. పిల్లలు మంచి పోషకాహారం తీసుకొని భవిష్యత్తులో పిల్లలు గొప్పగా ఎదగాలని తెలియ జేశారు. బాల్య వివాహాలు గురించి, పిల్లల అక్రమ రవాణా గురించి తెలియ చేయడమైనదని హెల్ప్ లైన్ నంబర్స్ 1098,181,100,1930 గురించి వివరించారు. ఎనిమియా పిల్లలకి పోషకాహార ఫలహారం పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల తాత్కాలిక ప్రధాన, ఉపాధ్యాయుడు వెంకన్న , ఇతర ఉపాధ్యాయునులు, అంగన్వాడీ టీచర్ కవిత విద్యార్థులు, మహిళా సాధికారత కేంద్రం స్టాఫ్ సంధ్యారాణి, రాకేష్‌లు తదితరులు పాల్గొన్నారు

5
నవతెలంగాణ
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శుక్రవారం | డిసెంబర్ 8, 2023 | www.navatelangana.com

నిరుపేద కుటుంబానికి అండగా జయశంకర్ ఫౌండేషన్



నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గుమ్మల్లపల్లి గ్రామానికి చెందిన సోయం మల్లయ్య ఇల్లు ప్రమాద షాత్తు గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు మొత్తం కాలిపోయింది. ఇంటిలో ఉన్న సామాను కూడా మొత్తం కాలి పోవడంతో వారి కుటుంబ పరిస్థితి బాధాకరగా మారింది. మల్లయ్యకు భార్య ముగ్గురు కూతుర్లు ఉన్నారు. కనీసం తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్టలు కూడా లేని నిరుపేద పరిస్థితి వారిది. విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతీ గురువారం వారి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. బట్టలు , నిత్యవసర సరుకులు అందజేసి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంబరతి పోచన్న,జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల శ్రావణ్, యూత్ ఇన్చార్జ్ చింతకింది రాజు, మహాదేవపూర్ మండల్ ఇంచార్జ్ ఆల్కారీ అశోక్, శీలం అనిల్, నేన్నెల రాకేష్ పాల్గొన్నారు

వికలాంగులకు సదరం సర్టిఫికెట్లు పంపిణీ



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రం లోని గ్రామ సచివాలయం లో వికలాంగులకు సదరం సర్టిఫికెట్ లను గురువారం సర్పంచ్ నారాగాని దేవేందర్ గౌడ్ ఎంపిటిసి మోటపోతుల శివశంకర్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్, వార్డు సభ్యులు ఎండీ హామీద్, బిల్ కలెక్టర్.సుధాకర్ సదరం సర్టిఫికెట్ సభ్యులు నిప్పని శ్రావన్,,పోషాల సుభద్ర,తరిగొప్పుల నిమిషా, ఎండీ నురిబ్బిన్, శనిగారపు వంశీ, పల్లే సుభాష్ లు సదరం సర్టిఫికెట్ లు తీసుకున్నారు.

ప్రజలకు వైద్య సేవలు సకాలంలో అందించాలి

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

నిర్దేశిత వైద్య సేవలను ప్రజలకు సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు.బుధవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖ పని తీరు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లా డుతూ గర్భిణల ఏఎన్సి రిజిస్ట్రేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ఐరన్ మందులు, పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహిం చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పసి పిల్లలకు అందించే ఇమ్యూనైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. టీబీని ముందస్తుగా గుర్తిస్తే చికిత్స అందించి నయం చేయవచ్చని అన్నారు. టీబీ లక్షణాలున్న వారిని గుర్తించేందుకు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులు పని చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న 241 గ్రామ పంచాయతీలు, 30 మునిసిపల్ వార్డులలో అవగా హన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. టీబీ వ్యాధిగ్రస్తులకు సకా లంలో గుర్తించి చికిత్స అందించాలని, ప్రతి మాసం వారికి రూ.500 ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఎన్సిడీ స్క్రీనింగ్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 5 ఆరోగ్య మహిళ కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 5772 మంది మహిళలకు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తదుపరి చికిత్స అందిస్తున్నామని అన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన డయాగ్నొస్టిక్ కేంద్రం, డయాలసిస్ కేంద్రాలను సంపూర్ణంగా వినియోగించుకోవాలని అన్నారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తి జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రూ.కోటి 56 లక్షలతో నిర్మిస్తున్న చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. సబ్ సెంటర్ నిర్మాణ నిధులు మంజూరు చేసినందున వేగ వంతం పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ మధుసూదన్, మెడికల్ సూపరింటెండెంట్ నవీన్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజీమార్గమే రాజా మార్గం...

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కే జయరాంరెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రాజీమార్గమే రాజ మార్గం అని జాతీయ లోక్ అదాలతో కేసులు పరిష్కారం చేసుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు కే జయరాం రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అనివార్య కారణాల వలన వివిధ కేసులలో చిక్కుకొని సతమతం అవుతున్న వారికోసం నిర్వహించ తలపెట్టిన జాతీయ లోక్ అదాలత్ ఈ నెల 30న నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమ తమ కేసుల పరిష్కారం కోసం డిసెంబర్ 30 న హాజరు కావాలని తెలిపారు. చిన్న చిన్న తగాదాలను పెద్దవిగా చేసుకొని ప్రజలు వారి జీవితాలతో వారే ఆడుకుంటున్నారని అన్నారు. రాజి మార్గాన్ని ఎన్నుకోవడం ద్వారా విలువైన సమయం వధా కాదని, డబ్బులు కూడా పొదుపు అవుతాయని అన్నారు. భార్య భర్తల మధ్య వచ్చే తగాదాలను పెద్దవి చేసుకోకూడదని జడ్జి గారు అన్నారు. కోర్టులకు ఎక్కి విడాకులు తీరుకుంటే నష్టమే తప్ప లాభం ఎం ఉండదు అని అన్నారు. భారతీయ వివాహ వ్యవస్థకు అందరు లోబడి జీవించాలని కోరారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్ట్ ప్రాంగణాల్లో ప్రీ లిటిగేషన్స్, ఎలెక్ట్రిసిటీ, మోటార్ ఆక్సిడెంట్ కేసులు, ఇన్సూరెన్స్, కంపౌండింగ్ క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మెయింటనెన్స్ కేసులు, ఫ్యామిలీ డిస్ప్యూట్, బ్యాంకు లోన్ తగాదాలు, రాజి పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు పరిష్క రించబడతాయని అన్నారు. ప్రజలు, న్యాయవాదులు, ఇన్సూరెన్స్ కంపెనీలు, ఆర్టీసీ కార్పొరేషన్, చిట్ ఫండ్ కంపెనీల వారు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్, డిసాస్టర్ మానేజ్మెంట్ సంబంధించిన కేసులు ప్రతీరోజు పరిష్కరించబడతాయన్నారు. లోక్ అదాలత్ లో పరిష్కరించబడిన కేసులు అంతిమ తీర్పులుగా ఉంటాయన్నారు. ఇలాంటి వాటికి అప్పీల్ కూడా ఉండదన్నారు. ఇంతకుముందు కోర్టు ఫీజు చెల్లిస్తే తిరిగి ఫీజు పొందే అవకాశం ఉంటుందని జడ్జి తెలిపారు.


'రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి'



నవతెలంగాణ-గణపురం

వాతావరణ పరిస్థితులలో రైతులు వారి పంటలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయభాస్కర్ జిల్లా జిల్లా ఉద్యవనరుల శాఖ అధికారి సంజీవరావు మండల వ్యవసాయ శాఖ అధికారి ఐలయ్య అన్నారు గురువారం మండలంలోని మైలారం గ్రామం లోని పంటల క్షేత్రములు సందర్శించారు పంటల క్షేత్రంలో మిరపపై రసం పీల్చు పురుగులు, బూడిద తెగులు, కాయకుళ్ళు జరుగుతున్నట్టు తెలిపారు మిరపపై రసం పీల్చు పురుగుల నివారణకు 30 నుంచి 40 పసుపు నీలి రంగు జిగురు అట్టలు వేసుకోవాలని అన్నారు. 15 రోజుల వ్యవధిలో రెండు నుంచి మూడు సార్లు ఫిప్రొనిల్ 2శాతం(లీటర్‌కు మిల్లీలీటర్) పిచికారీ చేసుకోవాలని తెలిపారు. బూడిద కాయకుళ్ళు నివారణకు అజాక్సిస్ట్రోబిన్ ఏ1 మి.లీ లేదా మైక్లోబ్యుటానిల్ ఏ0.4 గ్రాములు, లేదా అజాక్సిస్ట్రోబిన్ 11శాతం టేబ్యుకోనజోల్ 18.3శాతం ఏ1.2 మి.లీ(ఒక లీటర్ నీటికి కలిపి) 8-10 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేయాలన్నారు. పత్తి చేలలో నీరు నిలువ లేకుండా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి ప్రణయ్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

కౌటాల జాతర కరపత్రాలు ఆవిష్కరణ



నవతెలంగాణ-మల్హర్‌రావు

కుమరంబీం, అసిపాబాద్ జిల్లా కౌటాలలోని కంకలమ్మ గుట్టలో ఈ నెల 10 నుంచి 12 వరకు జరిగే స్వయం భూ శ్రీకేతెశ్వర జాతర కరపత్రాలను భూపాలపల్లి జిల్లా మేదరి సంఘము అధ్యక్షుడు గైని రమేష్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు జాతరకు అధిక సంఖ్యలో సందర్శకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి రేపాల శంకరయ్య, మండల ప్రధాన కార్యదర్శి రేపాల రాజశేఖర్, మంథని అధ్యక్షుడు రెడ్డి రాజయ్య, కాటారం కోశాధికారి రేపాల రాజేస్వర్,బాణయ్య అశోక్, సారయ్య పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల సీఎం పీఎఫ్ చిట్టిల పంపిణీ



నవతెలంగాణ -కోల్‌బెల్ట్

భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు సీఎం పిఎఫ్ 2021-22 లెక్కల చిట్టి లను గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జీఎం కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వి రవికుమార్ డిజిఎం (సివిల్), అజ్మీర తుకారాం డీజీఎం (పర్సనల్), డివైపిఎంలు క్రాంతి కుమార్, శ్యాంప్రసాద్, బుచ్చిరెడ్డి శానిటరీ ఇన్ స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు













నవతెలంగాణ-గణపురం

కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో గణపురం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం సంబరాలు జరుపుకున్నారు కేక్ కట్ చేసి బాణసంచాలు కాల్చారు. భూపాలపల్లి ఎమ్మెల్యేగా గెలుపొందిన గండ్ర సత్యనారాయణరావుకు శుభాకాంక్షలు తెలుపుతూ పెద్ద మెజార్టీ సాధించినందుకు అభినందనలు తెలిపారు. పార్టీల కతీతంగా గండ్ర సత్యనారాయణరావు ఇంత పెద్ద మెజార్టీ ఇచ్చిన మండల నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు బల్గూరి సరస్వతి, ఎంపీటీసీ సాగర్ మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఎల్ల స్వామి, వాణిజ్య సెల్ అధ్యక్షుడు కట్కూరు శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ గణపురం యూత్ అధ్యక్షుడు దూడపాక పున్నం, సీనియర్ నాయకులు దుర్గయ్య లక్ష్మారెడ్డి, పాల్గొన్నారు

గోవిందరావుపేట : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవ సమయానికి గురువారం మండలం లోని పసర గ్రామ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు బాణా సంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు కొల్లు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రగతి భవన్ ను బద్దలు కొడతామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవానంతరం ప్రగతి భవన్ చుట్టూ ఉన్న కంచె తీసి వేయించి జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌గా మార్చారని అన్నారు. ఈ భవన్‌లోనే ప్రజా దర్బారు నిర్వహించనున్నారని అన్నారు. 6 గ్యారంటీలపై తొలి సంతకం చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ తోపాటు యువజన కమిటీ పలువురు ప్రజా పతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

మొగుళ్ళపల్లి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేయడంతో మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు క్యాతరాజు రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలకేంద్రంలోని చౌరస్తాలో బాణాసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి నాయకులు తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈసందర్భంగా టౌన్ అధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి ఇచ్చిన మాట ప్రకారం ఆరు హామీల పథకంపై తొలి సంతకం చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. నాయకులు మహమ్మద్ రఫీ, దేవునూరి నరేష్, నీరటి మహేందర్, ఎల్దండి ప్రకాశం, ఏలేటి నరసింహారెడ్డి, రాజిరెడ్డి, దేవునూరి మధు, మణికర్, మల్సాని నర్సింగా రావు, ఎర్రబెల్లి కోటేశ్వరరావు,పడిదల ప్రకాష్ రావు, గుర్రపు అన్నారెడ్డి, పోలంపల్లి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

మంగపేట : రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా కొత్త ప్రభుత్వం కొలువుదీరిన వేళా మండలంలోని గ్రామ గ్రామాన కాంగ్రెస్ శ్రేణులు మిన్నంటేలా సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు మైల జయరామ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్ సీనియర్ నాయకుడు నరేష్ రెడ్డి ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రమైన మంగపేట, బోరునర్సాపురం, గంపోనిగూడెం గ్రామాల్లో బాణా సంచా కాల్చుతూ సంబరాలు చేసుకున్నారు. రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డికి, తొలిసారి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సీతక్కకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఇప్పుడు ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో నిరుద్యోగులకు కావాల్సిన ఉద్యోగాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. జిల్లా నాయకులు, మండల నాయకులు, సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు : జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, తెలంగాణ మేనిపేస్టో చైర్మన్,మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబుకు రాష్ట్ర మంత్రివర్గం కేబినెట్ లో సముచిత స్థానం, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి కేటాయించడంపై మండల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,యూత్ నాయకులు, మహిళ నాయకురాళ్లు హర్షం వ్యక్తం చేసి, అన్ని గ్రామాల్లో బాణసంచా పెల్చి,స్వీట్లు పంచి సంబరాలు నిర్వహించారు. ఆర్థిక శాఖ మంత్రిగా దుద్దిళ్ల గురువారం ప్రమాణస్వీకారం చేయడంతో మండలం నుంచి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు, మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య,కాంగ్రెస్ ఎస్సి సెల్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, వొన్న తిరుపతి రావు,సంగ్గెం రమేష్, మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్,యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి,మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మ, నాయకులు వేల్పుల రవి, తదితరులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ : 5వ సారి మంథని ఎమ్మెల్యేగా గెలిచి, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక మంత్రిగా గురువారం ప్రమాణ స్వీకారం చేసిన ఏఐసిసి కార్యదర్శి దుద్దిల్ల శ్రీధర్ బాబును బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, సహకార బ్యాంకు చైర్మన్ తిరుపతిరెడ్డి, ఎంపీపీ రాణి బాయ్ ఎంపీటిసి గుడాల అరుణ, జడ్పిటిసి గుడాల అరుణ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు దుర్గయ్య ఎండి అక్బర్‌ఖాన్, యూత్ అధ్యక్షులుఅశోక్, ఓబీసీ అధ్యక్షులు మొండయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మత్తిని కాన్, జిల్లాకార్యదర్శి ఆకుతోట సుధాకర్, మహిళా అధ్యక్షులు సత్యమ్మ, తదితరులు ఉన్నారు

మహదేవపూర్ : మంథని ఎమ్మెల్యేడి శ్రీధర్ బాబువరుసగా ఐదవ సారి ఎన్నికై గురువారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ఆర్థిక మంత్రిగాఎన్నికయ్యారు. మహదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామంలో ఎంపీటీసీ ఎం దుర్గయ్య, సర్పంచి రమాదేవి చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు.



సింగరేణికి శ్రీరామరక్ష ఐఎన్‌టీయూసీ

- ఐఎన్‌టీయూసీ నాయకులు జోగ బుచ్చయ్య

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

తెలంగాణ అతిపెద్ద పారిశ్రామిక సంస్థ అయిన సింగరేణికి సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్(ఐఎన్‌టియుసి) శ్రీరామరక్ష అని ఆ సంఘం భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు జోగ బుచ్చయ్య అన్నారు. ఈనెల 27న సింగరేణిలో జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల నేపథ్యంలో గురువారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే-5 గని ప్రాంగణంలోని దుర్గామాతకు బుచ్చయ్య ఆధ్వర్యంలో పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన కార్మికులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం, టీబీజీకేఎస్ యూనియన్ ఆధ్వర్యంలో సింగరేణి, సింగరేణి కార్మికుల బ్రతుకులను పట్టించిందని, గతంలో ఎన్నడూ లేని విధంగా సింగరేణిని అప్పుల ఊబిలోకి నెట్టాయని దుయ్యబట్టారు. ఈ గుర్తింపు సంఘం ఎన్నికలలో ఐఎన్టీయూసీ యూనియన్ గెలవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత, సంక్షేమ పథకాలు, ఇన్కమ్ టాక్స్ రద్దు, ప్రైవేటీకరణ నిలుపుదలకు కృషి జరుగుతుందని హామీ ఇచ్చారు. గతంలో గెలిచిన సంఘాలు కార్మికుల సమస్యలు పట్టించుకోకుండా, మేనేజ్మెంట్ తో ములాఖతై ప్రైవేటీకరణను ప్రోత్సహించాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సందర్భంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగరేణి కార్మికుల పక్షపాతి కనుక కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంఘం ఐఎన్‌టియుసి గుర్తింపు సంఘం ఎన్నికలలో ద్వారా కార్మికుల తలరాతలు మారుతాయని భరోసా ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పిన విధంగానే సింగరేణి ఎన్నికలలో కూడా టీబీజీకేఎస్‌తో సహా అన్ని యూనియన్ లకు బుద్ధి చెప్పి ఐఎన్టీయూసీని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేంద్ర కమిటీ సభ్యులు పి. రాజేందర్, అండెం రఘుపతి రెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రాజేష్ ఠాగూర్, కేంద్ర కమిటీ సెక్రటరీ బి మధుకర్ రెడ్డి, బ్రాంచ్ సెక్రటరీ రవి కిరణ్ ,బొర్ర రాంబాబు, ఊకే నాగరాజు, సిహెచ్ రాజేష్, పొనగంటి కృష్ణ, యండీ పాషా,అడిగొప్పుల సమ్మయ్య, భోగే మల్లయ్య అజ్మీర శంకర్, గట్టు రాజు, రాయగట్టు ,బండి వెంకటేష్, వి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ వైపు బీఆర్ఎస్ నాయకుల చూపు ?

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాంగ్రెస్ పార్టీలో చేరడానికి పలువురు బీఆర్ఎస్ నాయకులు సిద్ధమైనట్లుగా తెలుస్తోంది. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వంలోకి వెళ్లిన కాంగ్రెస్ చోటా,మోటా నాయకులు సొంత గూటికి చేరేందుకు పావులు కదుపుతున్నట్లుగా విశ్వసనీయత సమాచారం. బీఆర్ఎస్ రెండు పర్యాయాలు ప్రభుత్వం అధికారంలో ఉన్న సరైన గుర్తింపు దక్కని అసమ్మతి నాయకులు ఇప్పుడు దుద్దిళ్ల విజయంతో కాంగ్రెస్ కు పూర్వ వైభవం వచ్చినట్లుగా భావిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో దుద్దిళ్లకు ముఖ్య అనుచరులుగా ఉన్నవారే ఇప్పుడు సమాలోచనలో పడినట్లు వినికిడి.దీంతో కొద్దీ రోజుల్లో మంథని నియోజకవర్గంతోపాటు ముఖ్యంగా మండలంలోని పలువురు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లో చేరేందుకు పలువురుతో మంతనాలు జరుపుతున్నట్లుగా గుసగుసలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. నియోజకవర్గం మొత్తంగా ఇదే పరిస్థితి కనిపిస్తున్నట్లుగా సమాచారం. శ్రీదర్‌బాబు భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందడమే కాక క్యాబినెట్ మంత్రివర్గంలో మంత్రి పదవి సైతం రావడంతో త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో తన అనుచర వర్గాన్ని ఓటమి చెందకుండా సత్తా చాటుతాడనే అభిప్రాయం వ్యక్తం కావడంతో పలువురు కాంగ్రెస్ లో చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. కాంగ్రెస్‌లో చేరేవారిని దుద్దిళ్ల మాత్రం నిరాకరిస్తున్నట్లుగా తెలుస్తోంది. పార్టీ మారకుండా దుద్దిళ్ల గెలుపు కోసం కృషి చేసిన తమను ప్రక్కన పెట్టి కొత్తవారికి ప్రాధాన్యం ఇస్తారోమోని ప్రస్తుత కాంగ్రెస్ క్యాడర్ కొంత వరకు ఆందోళన చెందుతున్నట్లుగా తెలుస్తోంది.

వాహనాలను పోలీసుల తనిఖీ



నవతెలంగాణ-మహాదేవపూర్

మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా మహాదేవపూర్ మండలంలోని అంబట్‌పల్లి లో గురువారం మహదేవ్‌పూర్ ఎస్సై భవానీ సేన్ సిబ్బందితో వాహనాలు తనిఖీ చేశారు. ధ్రువీకరణ లేని వాహనదారులకు జరిమానా విధించి అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. ఆయనవెంట సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

- జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి



నవతెలంగాణ-మంగపేట

మిచాంగ్ తుఫాను వల్ల నష్టపోయిన వరి, మిర్చి,పత్తి రైతులు అధైర్య పడవద్దని కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతలకు అండగా ఉం టుందని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. గురువారం ఆయన మండలంలోని అకినేపల్లి మల్లారం కత్తి గూడెం గ్రామలతో పాటు సరిహద్దు గ్రామాలైన వీరాపురం, టీ కొత్తగూడెం భీమవరం, చెగర్శల, దుగినేపల్లి తదితర గ్రామాల్లోని స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి వర్షపు నీటికి తడిసిన ధాన్యపురాసులను పరిశీ లించారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ముమ్మాటికీ రైతు పక్షపాత ప్రభుత్వమని స్థానిక ములుగు శాసనసభ్యురాలు సీతక్క మంత్రి హోదాలో రైతులకు అండగా నిలబడతారని అన్నారు. నూతన మంత్రివర్గంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం రైతులను పరామర్శించి వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించేందుకు సీతక్క జిల్లా ఉన్నతాధికారులతో పాటు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ కిసాన్ సెల్ ప్రతినిధులతో కలిసి త్వరలో జిల్లాలో పర్యటిస్తారని ఆయన తెలిపారు. సహకార సంఘాల ద్వారా కొనుగోలు చేస్తున్న ధాన్యం సేకరణను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సాంబశివరెడ్డి కోరారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ నాయకుల ధూళిపాల బాలకష్ణ ,శెట్టిపల్లి రాజు, ముత్తయ్య ,స్థానిక రైతులు ఉన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కకు శుభాకాంక్షలు

- ఎస్టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సతీష్ కుమార్, మధుసూదన్

నవతెలంగాణ- ములుగు

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ములుగు నుండి మంత్రి మండలిలో ప్రాతినిధ్యం లభించిన డాక్టర్ దనసరి సీతక్కకు ఇతర మంత్రి మండలి సభ్యులుగా గురువారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎస్టియు ములుగు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శిరుప సతీశ్ కుమార్, ఏళ్ళ మధుసూదన్ శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వం మొదటగా విద్యా శాఖ పై అన్ని ఉపాధ్యాయ సంఘాలతో ఒక సమీక్ష సమావేశం నిర్వహించి రాష్ట్రంలో విద్యా ప్రగతికి తగిన విదంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు ముఖ్యంగా పెండింగ్ బిల్స్ విడుదల,డిఎ బకాయిలు, 317 జీవో బాధిత ఉపాధ్యాయులకు న్యాయం జరిగిలా చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాల లో స్కావెంజర్ ల నియామకం, కేజీబీవీ ఉద్యోగుల రెగ్యులరైజ్ మొదలగు సమస్యలపై దృష్టి సారించి త్వరితగతిన పరిష్కారం చేసేలా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగ పక్షపాతి ప్రభుత్వం అని రుజువు చేసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు.

రైతులను నట్టేట ముంచిన మిచౌంగ్ తుఫాన్

నవతెలంగాణ-గోవిందరావుపేట

రైతులను మిచౌంగ్ తుఫాన్ నట్టేట ముంచింది. కోసిన వరి పనలు నీటిలో తేలి ఆడుతున్నాయి. కోసి రాసుడుగా పోసిన ధాన్యాన్ని ఆరబెట్టుకోలేక రైతులు నానా తంటాలు పడుతున్నారు. వాయుగుండం తీరం దాటిన వర్షం తగ్గకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ఆరని ధాన్యం రంగు మారుతోందని తడిసిన ధాన్యం మొలకెత్తుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. మరో రెండు రోజులపాటు వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలుపుతుండడంతో రైతుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. చేతికంది వచ్చిన పంట ధాన్యం అక్కడకు రాకుండా పోతుండడంతో నిస్సహాయ స్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. ఇంకా వేలాది ఎకరాల్లో కోతకు సిద్ధమైన వరి పంట నేలవాలి



పోతోంది. పంటను కోసుకోలేక ధాన్యం ఆరబోసుకోలేక పశుగ్రాసం కోసం కోసిన వారి పనులు తడిసిపోతుంటే ధాన్యం నీటిలో నాని పోతుంటే రైతులకు కంటిమీద నిద్ర కరువైపోతుందని అంటున్నారు. ఇకనైనా వర్షం తగ్గి ఎండ కాస్తే కుదుటపడవచ్చున్న ఆశాభావాన్ని రైతులు వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చాటిన సన్ రైజర్స్ హైస్కూల్ విద్యార్థులు

- విద్యార్థులను అభినందించి ప్రశంస పత్రాలు అందించిన కరస్పాండెంట్ రాజు



నవతెలంగాణ - ములుగు

2023 డిసెంబర్ 5న హైదరాబాదులో జరిగిన 31వ నేషనల్ చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి పోటీలలో సన్ రైజర్స్ హై స్కూల్ విద్యార్థులు అత్యున్నత నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు టి యశ్వంత్ రావు, ఇ వంశీకృష్ణ, బి దినేష్, సైన్స్ టీచర్ ఈ స్వామిని పాఠశాల కరస్పాండెంట్ పెట్టం రాజు గురువారం అభినందిస్తూ వారికి ప్రశంసాపత్రాలను అందజేశారు. అనంతరం రాజు మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం,శోధించే ఆలోచనలు పెరగాలని,నూతన ఆవిష్కరణలు తయారు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బల్గూరి జనార్ధన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.